# భారత శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 74 | హైదరాబాద్ | బుధవారం 03-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




ఆఫ్ఘనిస్థాన్ లో భారీ భూకంపం...

12లో

## నేటి భారతం

- బియ్యపు గింజ మరిగే పాలతో కలిస్తే పాయసం అవుతుంది..
- అలాగే కాగుతున్న ఎసరుతో కలిస్తే.. అన్నంలా మారుతుంది..
- అదే విధంగా పసుపుతో కలిస్తే .. దీవించే అక్షింతలుగా మారతాయి..
- పొరబాటున బొగ్గుతో కలిశాయంటే చేతబడి అవుతుంది..
- మనం కూడా అంతే మిత్రమా.. మనం పదిమందితో కలిసే విధానమే మనకున్న యోగ్యతను నిర్ణయిస్తుంది.. అందుకే ఈ వినాయక నవరాత్రుల వేళ మన యోగ్యతను పెంచుకుందాం.. గతాన్ని వదిలేసి మనిషిగా మిగిలిపోదాం..

– క్రిష్ణమాచారి, సీనియర్ జర్నలిస్ట్



వినాయక చవితి పండుగ వచ్చిందంటే ఇంటింటా పండుగ వాతావరణం నెలకొంటుంది. స్వామివారి భక్తులు తమ ఇళ్లలో, బస్తీలలో, మండలాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. పండుగ ముగింపు దశలో జరిగే గణేశ నిమజ్జనం అయితే ఒక సాంఘిక, సాంస్కృతికతతో ముడివడిన ఒక గొప్ప ఘనోత్సవం అని చెప్పకోవచ్చు.. చిన్న చిన్న ఊరేగింపులు మొదలుకొని లక్షలాది మంది పాల్గొనే భారీ శోభాయాత్రల వరకు ఈ ఉత్సవం వ్యాపిస్తుంది. అయితే ఈ ఆనందోత్సవం వెనుక పలు సవాళ్లు దాగి ఉన్నాయి.. పర్యావరణ కాలుష్యం, ట్రాఫిక్ అంతరాయం, భద్రతా సమస్యలు, సామాజిక ఉద్రిక్తతలు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రజలు, పోలీసులు ఈ ముగ్గురి సమన్వయం అత్యంత కీలకం అవుతుంది.

# గణేశ నిమజ్జనం భక్తితో కూడిన జ్ఞాపకంగా ఉండాలి..

- భక్తి, భద్రత, పర్యావరణం మధ్య సమతుల్యత ఉండాలి..
- ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి..
- పోటీ తత్వం కాకుండా సమన్వయంగా ఉండాలి..
- అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి..



12లో

## తెలంగాణలో రైతులకు తీపి కబురు..



11లో

- నిన్న రాష్ట్రానికి 9 వేల టన్నుల యూరియా సరఫరా అయిందని వెల్లడి
- ఈరోజు రాత్రి లోపు మరో 5 వేల టన్నులు వస్తోందని వెల్లడి
- వారం రోజుల్లో 27,470 టన్నుల యూరియా వస్తుందన్న అధికారులు

## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్...

### భగ్గుమన్న 'జాగృతి'



11లో

- జూబ్లీహిల్స్ జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్తత
- హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావుకు వ్యతిరేకంగా ప్లకార్డులు
- కవిత ఏ నిర్ణయం తీసుకున్నా వెంటే ఉంటామన్న జాగృతి నేతలు



## చనిపోయిన నా తల్లిని అవమానించారు..

### అభ్యంతరకర వ్యాఖ్యలపై మోదీ ఆవేదన

- బీహార్ ర్యాలీలో ఘటన, కాంగ్రెస్, ఆర్జేడీపై మోదీ విమర్శలు
- వ్యాఖ్యల ఘటనపై ఒకరి అరెస్ట్, రాహుల్ క్షమాపణ చెప్పాలన్న అమిత్ షా

దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన

తరువాయి 11లో

## ఎటుచూసినా అమరావతి ఆకర్షణీయంగా ఉండాలి

### సీఆర్డీఏకి చంద్రబాబు దిశానిర్దేశం

- రాజధాని నిర్మాణంలో మరో ముందడుగు
- 7 కీలక నిర్ణయాలకు సీఆర్డీఏ ఆమోదం
- రాజధాని పనుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు

12లో



## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం

11లో

## అమెరికాకు లొంగే ప్రసక్తే లేదు

: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టీకరణ

11లో

భారతశక్తి

# అమెరికా ఆవల ప్రపంచం

గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది.షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేకపోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశమయ్యారు.సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు.ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు.2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది.ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు.ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది.రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది.నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి.ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది.వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది.తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం.ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం. కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి.ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది.ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ–జిన్‌పింగ్–పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కోనే అవకాశం ఉంటుంది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు.జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎన్‌సీఓ సమావేశం అందించింది.ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు.భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక.చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది.స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది.భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి 99 బిలియన్ ( సుమారు 8 లక్షల 72 వేల 470 కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు.ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, 14 చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది.ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది.వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు.ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది. ఇలా చేయడం ద్వారా, భారత్ తన పౌరులను ద్రవ్యోల్బణం నుంచి కాపాడింది.ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.భారత్‌కు సంబంధించి రష్యా కేవలం చమురు, ఆయుధాల సరఫరాదారు మాత్రమే కాదు. ఇది స్వయంప్రతిపత్తికి చిహ్నం. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు తలవంచకుండా తన సంబంధాలలో సమతుల్యతను కాపాడుకోగలదనడానికి కూడా ఇది రుజువు.

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు

అమరావతి, సెప్టెంబర్ 2,

ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్వాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# ఆడుదాం ఆంధ్రలో 40 కోట్లు లూటీ

తిరుపతి, సెప్టెంబర్ 2, )మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# 7న గ్రహణం...ఆలయాల మూసివేత

తిరుమల, సెప్టెంబర్ 2,

ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం ముసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం



చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు్కు పెరిగిన వరద

నల్గోండనాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. దాంతో అధికారులు 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేసారు. ( 14లీ5, 12లీ10 ) క్రస్ట్ గేట్ల ద్వారా 2,78,160 క్యూసెక్కులు దిగువకు నీటిని విడుదల చేసారు. ఇన్ఫ్లో 3,27,831లక్షల క్యూసెక్కులు. ఔట్ఫ్లో 3,27,831 లక్షల క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 586.00 అడుగులు.

# శనివారపు పేట కాజ్వే మూసివేత

ఏలూరుసోమవారం అర్ధరాత్రి తమ్మిలేరు లో వరద నీరు పెరుగుతూ ఉండడంతో ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ రాంబాబు సిబ్బందితో కలిసి శనివారపు పేట కాజ్వే ను బార్కెడ్ల తో మూసివేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ శనివారం పేట నుండి వచ్చే వాహనాలు అమీనాపేట నుండి వెళ్లే వాహనాలు రాకపోకలు నిలిపివేశామని తెలిపారు. వరద నీరు తగ్గుముఖం పట్టగానే రాకపోకలు పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు

# షాద్ నగర్ పట్టణంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

షాద్ నగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ మొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన వైయస్సార్ రైతుల పక్షపాతిగా రైతులకు ఉచిత విద్యుత్తు ఫైలుపై మొదటి సంతకం చేశారని, తన పాదయాత్రతో పేదల సమస్యలను తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి శాయశక్తుల ప్రయత్నించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి ఎందరో క్షతగాత్రుల ప్రాణాలను రక్షించడానికి కుయ్ కుయ్ మంటూ ఫోన్ చేసిన వెంటనే సంఘటన స్థలాలకు చేరుకునే విధంగా 108 అంబులెన్స్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశాడని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందించారని అంతటి మహోన్నతమైన నాయకుడు మన వైయస్సార్ అంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి ఇబ్రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, దంగు శ్రీనివాస్ యాదవ్, మసూద్ అలీ ఖాన్, 8వ వార్డు కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ చారి, బిక్షపతి పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ లో పలు గణేష్ మండపాలను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

అల్వాల్ఓల్డ్ అల్వాల్ లోని విఘ్నార యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణేశున్నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈటల మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ నగరం లో పదుల సంఖ్యలో ప్రారంభమైన గణేష్ మండపాలు ఇపుడు ప్రతి గల్లీలో ,ప్రతి బస్తీ లో ,ప్రతి అపార్ట్మెంట్ లో లక్షకు పై చిలుకు మండపాలు ఉన్నాయని తెలిపారు. ఎక్కడ చూసినా వందల సంఖ్యలో యువకులు మహిళలు పూజలు చేస్తున్నారని ప్రతి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరగాలని కోరారు. మన ప్రాచీన సంప్రదాయాలను, మన విశ్వాసాలను మన ఆచార వ్యవహారాలను రాబోయే తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు మరియు అల్వాల్ బీజేపీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్ చెరు లో బీఆర్ఎస్ నిరసన

సంగారెడ్డిపటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల మాస్క్ పేరుకొని భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న ద్రోహ రాజకీయాలను తీవ్రంగా ఖండించిన నాయకులు, తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు కాళేశ్వరం రైతుల పంటలకు ప్రాణవాయువుగా మారిందని గుర్తు చేశారు.

# రేవంత్ మాట వరుసకు అన్నారా? సీరియస్ అన్నారా ?

## సోషల్ మీడియాలో వైసీపీ లోల్లి

విజయవాడ, సెప్టెంబర్ 2,

హైదరాబాద్ తెలంగాణకు అడ్వాంటేజ్ అయితే.. ఏపీకి అమరావతి లయబులిటీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఏపీలో ఉన్న పోటీ వాతావరణంపై మాట్లాడుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. అలాగే చంద్రబాబు చాలా సీనియర్ అన్న అర్థంలో వ్యాఖ్యలు చేశారు. అలాగే నారా లోకేష్ చాలా జూనియర్ అని... తన వయసు కూడా తనకు అడ్వాంటేజ్ అని రేవంత్ రెడ్డి ఇంటర్వ్యూలో చెప్పారు. రేవంత్ ఇంటర్వ్యూలోని మిగతా అంశాలు పెద్దగా వైరల్ కాలేదు కానీ ఈ క్లిప్ మాత్రం వైరల్ అయింది.అమరావతి విషయంలో ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో వ్యతిరేకంగా ఉండే వైసీపీ ఈ అవకాశాన్ని అంది పుచ్చుకుంది. అమరావతి ఏపీకి లయబిలిటీ అని రేవంత్ కూడా చెప్పారని ప్రచారం చేస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు వయసు అయిపోయిందని.. లోకేష్ మరీ జూనియర్ అని కూడా చెబుతున్నారు. వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలందరూ ఈ వీడియోను వైరల్ చేస్తున్నారు. అమరావతి విషయంలో రేవంత రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. కారణం ఏదైనా రేవంత్ రెడ్డి అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాస్త అభిమానం చూపిస్తారు. సోషల్ మీడియాలో తెలంగాణలో ఏ లీడర్ కు మద్దతు పలకాల్సిన ప్రస్తావన వస్తే ఖచ్చితంగా రేవంత్ కే మద్దతు పలికేవారు. అలాంటిది ఇప్పుడు ఆయన అమరావతిపై అవసరం లేకపోయినా వ్యాఖ్యలు చేయడం, చంద్రబాబు , లోకేష్ పై నా వ్యాఖ్యలు చేయడం జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి వాతావరణం అనుకూలం కాదని రేవంతత్ అన్నారు. అమరావతికి తుపాన్లు వస్తాయి హైదరాబాద్ కు రావని రేవంత్ ఉద్దేశం కావొచ్చన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే తాపునులు వచ్చే ప్రాంతాలలో నగరాలు అభివృద్ధి చెందవా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వివాదం ఇంతటితో ఆగిపోతుందా.. ఆయా పార్టీల నేతలు కూడా జోక్యం చేసుకుని పెద్దది చేసుకుంటారా అన్నది ఇప్పుడు రాజకీయవర్గాలకూ ఆసక్తికరంగా మారిన అంశం.

# బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

**- బుగులోని గుట్టలను టూరిజం హబ్ గా చేస్తానన్న ఎమ్మెల్యే**

**- రూ.160 లక్షలతో మెట్ల మార్గం, రెయిలింగ్, కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సరఫరా పనులు..**

జయశంకర్ భూపాలపల్లి.

నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించే రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల్లో ఉన్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి కొరకు అటవీ శాఖ నిధులు రూ.160 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇదివరకే జాతరకు వచ్చే అన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అట్టి పనులు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. పనులు మొత్తం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తానన్నారు. రూ.160 లక్షలతో మెట్లను విస్తరించడం, రెండు వైపులా రెయిలింగ్ ఏర్పాటు, భక్తులకు త్రాగునీటి కొరకు కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని నిధుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు కూడా మంజూరు అయితే జాతర లో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# భారీ వర్షాల వల్ల మళ్లీ వాయిదా పడ్డ ఎస్జీఎఫ్ మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలు

మంథని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోసెప్టెంబర్ 3 నుండి మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగాల్సిన మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలను భారీ వర్షాల కారణంగా సెప్టెంబర్ 8,9,10 తేదీలకు వాయిదా వేశామని మంథని మండల విద్యాధికారి, ఎస్జీఎఫ్ జోన్ అధ్యక్షురాలు దాసరి లక్ష్మి, మంథని జోన్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ లు తెలిపారు. వర్షాల వల్ల పరిస్థితులు అనుకూలించక ఎస్జీఎఫ్ డివిజన్ స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులతో చర్చించి వాయిదా నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు. సెప్టెంబర్ 8, 9,10 తేదీల్లో కబడ్డీ, ఖో-ఖో మరియు వాలీబాల్ మంథని జోనల్ స్థాయి ఆటలు మరియు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తామని వారు తెలిపారు. మంథని జోనల్ స్థాయిలోని వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు అందరు సవరించిన తేదీలను గమనించి అందరికీ తెలిపాలని వారు కోరారు.

# బీఆర్ఎస్ నిరసన

వికారాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో నిరసన తెలిపారు. మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.×అనంతరం తమ ఇంటి నుంచి అమరరవీరుల స్తూపం వరకు తబల వాయిధ్యలతో గణపతి పాటలతో ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ "పీసీ ఘోష్ కమిషన్ అసలు కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్. బడేబాయ్ చోటే బాయ్ ఏక్ హై? కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై. కాళేశ్వరం మీద ఎన్ని దర్యాప్తులు చేసినా ఏదీ బయటపడదు. బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులు వేస్తారా? సిగ్గు సిగ్గు.." అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతులకు లభిస్తున్న లాభాలను గుర్తించకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# మహేశ్వరం బీజేపీలో భగ్గుమన్న గ్రూపు తగాదాలు


రంగారెడ్డిమహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీలో గ్రూపు తగాదాలు భగ్గుమన్నాయి. ఓ మార్వాడి వ్యక్తిపై ఆర్కే పురం కార్పొరేటర్ భర్త ధీరజ్ రెడ్డి దాడి చేసాడు. మహేశ్వరం అయినా ఆర్కే పురమైన నా అనుమతి లేనిది బిజెపిలో ఏం జరుగుద్దంటూ హుకుం జారీ చేసాడు. వినాయక మండపాల సందర్శనకు సరూర్ నగర్ కార్పొరేటర్ శ్రీవాణికి స్వాగతం పలికినందుకు తన పై దాడి చేసారని మార్వాడి విజయ్ దేవడ ఆరోపించాడు. సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అభిమాని విజయ్ దేవడా పై ధీరజ్ రెడ్డి అనుచరులు విచక్షణరహితంగా దాడి చేసాడు. రెండు రోజులుగా ఆస్పత్రిలో ఉండి బయటికి వచ్చిన విజయ్ తనపై దాడి చేసిన ధీరజ్ రెడ్డి మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయ్ డిమాండ్ చేసాడు.

# పవన్ జాతీయ ఆలోచనలు..

## సోషల్ మీడియాలో సెటైర్లు

కాకినాడ, సెప్టెంబర్ 2,

జనసేన పార్టీ జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించి పవన్ కల్యాణ్ మరో బీఆర్ఎస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చి తర్వాత అత్యాశతో జాతీయ పార్టీగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా పేరు మార్చి 2023 ఎన్నికల్లో చేతులు కాల్చుకున్నారు. జనం ఓడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీని విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ కూడా తాను జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అసలు కొన్ని జిల్లాల్లో పార్టీకే దిక్కులేని పరిస్థితుల్లో జాతీయ పార్టీగా ఎలా మారుతుందని ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనంలోకి పెద్దగా వెళ్లలేరు. ఆయనకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆయన మిగిలిన రాజకీయ పార్టీల అగ్రనేతల తరహాల్లో రోడ్ షోలు, ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయలేరు. ఆయనను తాకాలని ఫ్యాన్స్ తపించిపోతుంటారు. గతంలోనూ అనేక సమయంలో పవన్ కల్యాణ్ జనంలోకి వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగాయి. ఒక సమయంలో ఆయనను కూడా అభిమాని నెట్టివేయడంతో కారుపై నిల్చున్న పవన్ కల్యాణ్ పడిపోయారు. ఇలాంటి ఘటనల తర్వాత ఆయన ఇంటర్నల్ మీటింగ్ లు, బహిరంగ సభలకు మాత్రమే పరిమితమయ్యారు. దీంతో పాటు ఆయన ఎక్కువగా పర్యటనలు చేయడానికి కూడా సుముఖత చూపరు. అవసరమైన సమయంలో తప్పించి జనంలోకి రారన్న విమర్శలు పవన్ కల్యాణ్ పై ఉన్నాయి. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాత 2019 ఎన్నికల్లో తొలిసారి కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేసి సింగిల్ స్థానం కూడా సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడటంతో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలిచి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోలిస్తే ఆయన ప్రజలలోకి వెళ్లడం తక్కువ సార్లే అని చెప్పాలి. గెలిచిన ఏడాది తర్వాత విశాఖలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ గెలిచిన నియోజకవర్గాల్లోనే అయన పర్యటించలేదు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన కు బూత్ లెవెల్ కమిటీలు లేవు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులో తమను కోరుకుంటున్నారని, తనను అభిమానించే వారేనని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. తనకు సిద్ధాంతాలను ఉన్నాయని వాటి ప్రకారమే తాను జనసేన పార్టీని జాతీయ పార్టీగా మలుస్తానని ఆత్మవిశ్వాసంతో పవన్ కల్యాణ్



చెప్పుకొచ్చారు. అయితే అక్కడ పార్టీలను కాదని మీకు అండగా నిలిచే అవకాశం లేదన్నది కూడా వాస్తవం. అయితే ముందు పొరుగున ఉన్న తెలంగాణలో కనీసం పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉండి, అభిమానులు, కులానికి సంబంధించిన వాళ్లు అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే సొంతంగా ఎదగలేని, పోటీ చేసినా గెలవలేని పరిస్థితుల్లో ఉన్న పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పి చేతులు కాల్చుకోవడమేనని అంటున్నారు. ముందు ఆంధ్రప్రదేశ్ లో జనసేను బలోపేతం చేయాలని పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. అత్యాశకు, అనవసర రాద్ధాంతాలకు పోయి పార్టీని జాతీయ పార్టీగా మలచి అసలుకే ఎసరు తెచ్చుకోవద్దని హితవు కూడా పలుకుతున్నారు.

దసరా తర్వాత త్రిశూల్ విధానం

విశాఖ వేదికగా నిర్వహించిన సేనతో సేనాని సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతానికి దసరా తర్వాత త్రిశూల వ్యూహం అనుసరిస్తామని తేల్చి చెప్పారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నో సమస్యలను బయటికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లపాటు తనను తాను పరీక్షించుకుని పార్టీ పెట్టినట్లు తెలిపారు. పార్టీ పెట్టినప్పుడు తనతో ఉన్నవారు.. కొన్ని సమస్యలు రాగానే వెళ్లిపోయారని.. ఒక ఐడియాలజీ ఉన్నవారు మాత్రమే ఇప్పటికీ తన వెంట ఉన్నారని తెలిపారు. పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకు.. జనసేన నేతలకు మరింత స్థైర్యం, స్థిరత్వం ఉండాలని పేర్కొన్నారు. పార్టీకి తగిలిన దెబ్బలు.. మరింత రాటుదేల్చాయని.. ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడ్డాం కాబట్టే ఇప్పుడు ప్రజలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళల సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు.

పార్టీని ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో పెట్టామో ఇప్పటికే అలాగే ఉన్నట్లు చెప్పుకొచ్చారు.జనసేన పార్టీని మరింత ఉన్నతస్థితికి తీసుకువెళ్లేందుకు దసరా పండగ తర్వాత త్రిశూల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన కార్యకర్తల గుర్తింపు.. నాయకత్వం, భద్రత కోసం ఈ త్రిశూల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలోని క్రియాశీల సభ్యుడినిపార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానమయ్యేలా కమిటీ వేస్తామని చెప్పారు. రాజకీయాలంటే.. బిజినెస్, డబ్బు సంపాదిన కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం, స్థిరత్వం రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అలా ఉన్నప్పుడే ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన.. జాతీయ పార్టీగా ఎదుగుతుందని వెల్లడించారు. 2019లో తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత.. తాను రాజకీయాల్లో వెనక్కి వెళ్లిపోతానని అందరూ భావించారని పేర్కొన్నారు.ఆ ఒక్క ఓటమితో దశాబ్దకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయానని.. అయినా తట్టుకొని నిలబడ్డామని.. ఆ కారణంగానే ప్రస్తుతం రికార్డు స్థాయి విజయం సాధించి.. అధికారంలోకి రాగలిగామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ.. కాంట్రాక్టులు తీసుకోలేదన్నారు. జనసేన పార్టీ లక్ష్యం రాష్ట్రం, దేశం అభివృద్ధే అని తేల్చి చెప్పారు. జనసేన నేతలందరికీ ఐడియాలజీతో పాటు వ్యూహాలు కూడా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పార్టీ పెట్టినపుడు ఉన్న కొందరు వ్యక్తులు.. కొన్ని చిన్న చిన్న సమస్యలు వచ్చాయని పారిపోయారని.. తన ఐడియాలజీతో ఉన్నవారే ఇప్పటికీ తనతో నడుస్తున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఎలాంటి ఆలోచన, భావన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా అని ప్రశ్నించారు. నిస్వార్థంగా పనిచేస్తున్నామని.. అందుకే మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. 2019-2024 మధ్య జనసేనను అనేక రకాలుగా బాధలు పెట్టారని.. అయినా ప్రధానమంత్రిని గానీ, హోంమంత్రిని గానీ సాయం అడగలేదని.. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీని మూసేసుకోవడమే బెటర్ అనుకున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు.జనసేన వీరమహిళలు పేరంటాలకు వెళ్లాలని అదే సమయంలో పోరాటాలు కూడా చేయాలని జనసేనాని పిలుపునిచ్చారు. ప్రజలు బాగుండాలని కోరుకుంటామని.. అందుకు ఎంతదూరమైనా వెళ్తామని చెప్పారు. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారని.. సినిమా హీరోల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని వెల్లడించారు. కమ్యూనిస్ట్, సోషలిస్ట్ అనే చైనా, రష్యా వంటి దేశాల రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. ఇస్లామిక్ పాటించే అరబ్ దేశాల్లో నివసించే మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాలం మారుతున్న కొద్దీ.. మనుషులు, సిద్ధాంతాలకు మార్పులు తథ్యమని చెప్పారు.

## వైసీసీకి తలనొప్పిగా మారిన

# వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్

గుంటూరు, సెప్టెంబర్ 2,

జగన్మోహన్ రెడ్డికి సరికొత్త చిక్కు వచ్చి పడింది. అది ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్డీఏ, ఇండియా కూటమి అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అడిగిందో లేదో.. ఆ తరువాత రోజునే మద్దతు ప్రకటించేశారు. ఇలా మద్దతు ప్రకటించిన తరువాత.. మరో అభ్యర్థి మద్దతు కోరే అవకాశం లేదు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి మద్దతు కోరారు. అయితే తాము ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చామని జగన్మోహన్ రెడ్డి ముఖం మీదే చెప్పినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకుంది. అయితే ఇది ఎంత మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి సాహసించడం లేదు. ఏ ప్రాతిపదికన జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తారు అంటూ.. షర్మిల లాంటి నేతలు కూడా ప్రశ్నించడం ప్రారంభించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణ సంకటమే.మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో స్తబ్దుగా ఉండిపోయారు రెడ్డి సామాజిక వర్గం నేతలు. 2014, 2019 ఎన్నికలతో పోల్చుకుంటే.. 2024 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం మనసు మారింది. దానికి కారణం లేకపోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ఆ స్థాయిలో గుర్తింపు దక్కలేదు అన్నది రెడ్డి సామాజిక వర్గం బాధ. సరైన పదవులు ఇవ్వలేదు. ఆర్థికంగా చేయూతనివ్వలేదు. రెడ్డి సామాజిక వర్గంలో ఆ నలుగురు నేతల తప్ప మిగతా వారికి ప్రాధాన్యం లేకుండా పోయింది. వైసిపి రాజకీయాల కోసం తమను తక్కువ చేయడం పై రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన అసంతృప్తి వ్యక్తం అయింది. ఆ అసంతృప్తి ఎన్నికల్లో ప్రభావం చూపింది.మరోవైపు తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అప్పుడే ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. కనీసం అభినందనలు కూడా తెలపలేదు. సాటి సామాజిక వర్గం నేత తెలంగాణకు సీఎం అయితే జగన్మోహన్ రెడ్డి సహించుకోలేకపోయారన్న అంశం తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గంలోకి వెళ్ళింది. అక్కడ తమ సామాజిక వర్గం అధికారాన్ని చేపడితే.. కనీసం మద్దతు ఇవ్వకపోగా.. కెసిఆర్ కు ఇవ్వడం ఏమిటనే ప్రశ్న వినిపించింది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుస్తుందని సంకేతాలు రావడంతో.. హైదరాబాదులో సెటిల్ అయినా ఏపీ రెడ్డి సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. కానీ రేవంత్ గెలిచాక ఆయన విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రెడ్డి సామాజిక వర్గానికి ఎంత మాత్రం నచ్చలేదు. ఆ ప్రభావం 2024 ఎన్నికలపై పడింది. అంతకుముందు ఎన్నికలకు మాదిరిగా జగన్ కు అండగా నిలవలేదు రెడ్డి సామాజిక వర్గం.తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డినిఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ ప్రతిపాదన చేసింది మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కానీ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగలేదు. ఇండియా కూటమిగాను ప్రకటించనూ లేదు. కేవలం ఇండిపెండెంట్ గానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి వ్యక్తి నేరుగా ఫోన్ చేసి మద్దతు కోరితే.. చేయలేమని జగన్ తేల్చి చెప్పడం విశేషం. దీనిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టినట్లు అయింది. చూడాలి మున్ముందు పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో..

# ఆకట్టుకున్న పోలీసు జాగిలాల ప్రదర్శన

మంగళగిరిమంగళగిరి ఆరో బెటాలియన్ ప్రాంగణంలో 22వ బ్యా చ్ పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. హోంమంత్రి అనిత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

31 పోలీసు జాగిలాల ప్రదర్శన, విన్యాసాలు అందరిని అకట్టుకున్నాయి.

హోం మంత్రి అనిత మాట్లాడుతూ జాగిలాల ప్రదర్శన, వాటి క్రమశిక్షణ చూస్తే ఆశ్చర్యం కలిగింది. మూగ జీవాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బందికి అభినందనలు. మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పని అద్భుతం. ప్రతి జాగిలానికి రెండు అంశాల్లో శిక్షణ ఇవ్వడం ఇదే తొలిసారి.. వంద ఎకరాల్లో అప్పా నిర్మాణం చేయాలని నిర్ణయించాం. రేపల్లెలో యువతిపై అత్యాచారం ఘటనలో ఎలాంటి ఆధారం దొరకలేదు. డాగ్ స్క్వాడ్ వచ్చి ఆనవాళ్లు గుర్తించాక 36 గంటల్లో పట్టుకున్నారు.

# సొంతంగా నేతలను ఎన్నుకొనే ప్రయత్నం

విజయవాడ, సెప్టెంబర్ 2,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి అధికారంలోకి వస్తామని భావిస్తున్నారు. ఆయనకు జిల్లాల పర్యటనలో వచ్చి స్పందన చూసి మరోసారి అధికారం తనదేనని భావిస్తున్నారు. ఈసారి సర్వేలను నమ్ముకున్నట్లు కనిపించడం లేదు. సర్వేలు, ఐప్యాక్ వంటి సంస్థల వంటి వాటిని నమ్ముకుని నట్టేట మునిగామని జగన్ బలంగా విశ్వసిస్తున్నారు. అందుకే సొంతంగా తానే జగన్ నియోజకవర్గాల నేతలను ఎంపిక చేసే విషయంపై దృష్టిపెట్టారు. అయితే జగన్ పై కోటరీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఇప్పటికీ పార్టీలో విమర్శలు వినిపిస్తున్నాయి. జగన్ ఓటమి తర్వాత కూడా కోటరీ నుంచి బయట పడలేకపోతున్నారని కొందరు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కోటరీని వదిలి వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా నియోజకవర్గాలకు నాయకత్వాలను ఎంపిక చేయాలని కోరుతున్నారు.ముందుగా కార్యకర్తల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని కూడా అనేక మంది నేతలు కోరుతున్నారు. నేతలు చాలా మంది ఓటమి తర్వాత ఏడాది నుంచి నియోజకవర్గాల్లో ఉండటం లేదు. కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన నాయకులపై కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ తమను పట్టించుకోని నేతలు, ఓటమి తర్వాత కూడా తమకు అందుబాటులో ఉండటం లేదని క్యాడర్ అనేక నియోజకవర్గాల్లో అసంతృప్తిగా ఉంది. అయితే కూటమి పార్టీలను వ్యతిరేకిస్తూ, జగన్ పై అభిమానంతోనే ఇంకా జెండా పట్టుకుని ఉన్నామని, స్థానిక నేతలను చూసి కాదని సోషల్ మీడియాలో వారు పోస్టులు పెడుతున్నారు. వైఎస్ జగన్ కూడా నేతలను దగ్గరకు తీసుకుంటే కార్యకర్తలు దూరమయ్యే అవకాశాలున్నాయి. ఎందుకంటే స్థానిక నాయకత్వంపై క్యాడర్ కు నమ్మకం లేకపోగా బాగా అసంతృప్తి ఉంది. కోటరీ మాత్రం గత ఎన్నికల్లో పోటీ చేసిన వారినే ఇన్ ఛార్జులుగా నియమించాలని, వారికే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని వత్తిడి తెస్తే మళ్లీ మోసం వస్తుందన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం జగన్ చేయాల్సింది కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటుచేయడం. వారిని సముదాయించడం. తిరిగి వారిని ఉత్తేజపర్చడం. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా ఒకింత యాక్టివ్ అయింది. అయితే క్యాడర్ మరింతగా పార్టీ కోసం పనిచేయాలంటే జగన్ నేతలతో కాదు.. క్యాడర్ తో మమేకం కావాలని అంటున్నారు. మరి జగన్ ఈ దిశగా ఆలోచన చేస్తారా? లేదా? అన్నది చూడాలి.

# నరసాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలి కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ

నరసాపురం

నరసాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నరసాపురం జేఏసీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రభుత్వ విప్ నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.మాజీ టిడిపి ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు.జనసేన నాయకులు చాగంటి చిన్న పట్టణంలోని జనసేన కార్యాలయం వద్ద నుండి సుమారు 100 కారులతో భారీగా భీమవరం జిల్లా కలెక్టర్ ను మరియు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కలిసి నరసాపురం జిల్లా కేంద్రంగా పునర్ పరిశీలించి ప్రకటించాలని కోరుతూ మెమోరాండం ఇవ్వడానికి బయలుదేరి వచ్చారు. ఈ ర్యాలీలో జేఏసీ నాయకులు తదితరులు తరలివచ్చారు.

# సమస్యల పరిస్కారం కోసం తహసీల్దార్ కు వినతిపత్రం

జయశంకర్ భూపాలపల్లి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల సమష్యాల పరిష్కారం కోసం ఆర్ఐ కి వినతిపత్రం సమర్పించారు. ,అనంతరం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ... మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామజిక హాస్పిటల్ ను 30పడకల నుండి 50పడకలకు పెంచాలని, అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిస్కారం చూపాలని,మహాదేవపూర్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలని, మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ నుండి శివాజీ చావుక్ వరకు రోడ్ వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చెయ్యాలని, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, అభివృద్ధి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, యూరియా కొరత ఇబ్బంది పడుతున్నారు రైతులకు వెంటనే యూరియా నిలువలను అందుబాటులోకి తీసుకురావాలని, కొత్త పింఛన్ల విషయం ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వీడి వెంటనే కొత్త పింఛన్ మంజూరు చేయాలని, కౌలు రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలోనీ ప్రతి మహిళకు నెలకి 2500రూపాయలమహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలని, వికలాంగులకు రు. 6000మరియు చేయూత పింఛన్ లు రు. 4000రూపాయలు ఫించన్ వెంటనే అమలు చెయ్యాలని,ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో, వెంటనే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు, సిరిపురం శ్రీమన్నారాయణ,ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల కార్యదర్శులు:గుజ్జుల శంకర్, లింగంపల్లి వంశిధర్ రావు, బల్ల శ్రావణ్ కుమార్,కోశాధికారి ఉదారి పూర్ణచందర్,కార్యదర్శి బంధుగుల సంతోష్,కిసానమోర్చా మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి,మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, ఆడవ లక్ష్మీనారాయణ, కొక్కు రాకేష్, నేన్నాల రాకేష్, హరీష్,కార్యకర్తలు పాల్గొన్నారు

# జీజీహెచ్ లో ఐపిఎస్ సంజయ్ కు వైద్య పరీక్షలు

విజయవాడ

సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ ను వైద్య పరీక్షల నిమిత్తం జిజిహెచ్ కు అధికారులు తీసుకువచ్చారరు. తరువాత విజయవాడ గొల్లపూడి లోని ఏసీబీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించారు.

# పోలీసుల త్యాగాలను అవమాన పరుస్తున్న రేవంత్

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ట్వీట్

హైదరాబాద్

నక్సల్ సిద్ధాంతాన్ని అంతం చేయలేమని సీఎం రేవంత్ అనడం పోలీసుల త్యాగాలను అవమానపరచడమే నని కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ అన్నారు. హోంమంత్రి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం, తెలంగాణ పోలీసులకు గౌరవం ఇవ్వరా అని ప్రశ్నించారు. మాజీ నక్సలైట్లు రాష్ట్ర కేబినెట్లో కూర్చున్నారు. నక్సలైట్ను పద్మ అవార్డుకు సిఫారసు చేశారు. నక్సల్స్ భావజాలం ఉన్నవారే విద్యా కమిషన్లో ఉన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిది కూడా అదే సిద్ధాంతం. తెలంగాణ యువతను తిరిగి నక్సలిజం వైపు మళ్లించే కుట్ర జరుగుతోందని అన్నారు.

మేం నక్సలిజాన్ని అంతమొందిస్తామని అన్నారు.

# కైలాసగిరిలో పొడవైన గాజు వంతెన...

విశాఖపట్టణం,సెప్టెంబర్ 2

ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన ఏపీలో ఏర్పాటువుతోంది. విశాఖపట్నం సిగలో మరో మణిహారంలా కైలాసగిరి వద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ గాజు వంతెన పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 50 మీటర్ల పొడవుతో ఉండే ఈ వంతెనపై తిరుగుతూ ప్రకృతి ప్రేమికులు సాగర తీరం అందాలను వీక్షించవచ్చు.పర్యాటక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. హోమ్‌స్టేలు, ఎయిర్‌డ్రోమ్స్ వంటి వినూత్న ఆలోచనలు చేస్తోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్ర తీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ నేపథ్యంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి పర్యాటక పరంగా అనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. అలల జోరు.. సాగర హోరుతో సాగర తీరం విశాఖ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. అలాంటి విశాఖపట్నం సిగలో త్వరలోనే మరో మణిహారం చేరనుందిభారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన విశాఖపట్నంలో నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కూడా పూర్తైంది. రెండు నుంచి మూడు వారాల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా.. దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను కైలాసగిరి వద్ద నిర్మిస్తున్నారు. కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు సమీపంలో 50 మీటర్ల పొడవుతో



ఈ గ్లాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతి సౌందర్యం, సముద్రపు అందాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. ప్రకృతి ప్రేమికులకు, సాహస ప్రియులకు, ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి మరిచిపోలేని, మరపురాని అనుభవాన్ని అందించనుంది.మరోవైపు కైలాసగిరి గాజు వంతెన నిర్మాణాన్ని 2024లో ప్రారంభించారు. ఇందుకోసం సుమారుగా ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. ఈ వంతెన అందుబాటులోకి వస్తే మన దేశంలోని అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా రికార్డులకు ఎక్కుతుంది.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ గాజు వంతెనను నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ)తో పాటు కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ గాజు వంతెనపై ఒకేసారి 40 మంది వరకూ నిల్చుని ప్రకృతి అందాలు ఆస్వాదించేలా నిర్మిస్తున్నారు.మనదేశంలో అత్యంత పొడవైన గాజు వంతెనగా ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి ఉంది. దీని పొడవు 40 మీటర్లు. అయితే కైలాసగిరి స్కైవాక్ వంతెన అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం గాజు వంతెన ఆ రికార్డులను బద్ధలు కొట్టనుంది. దేశంలోనే పొడవైన గాజు వంతెనగా నిలుస్తుంది.

# సమస్యల పరిస్కారం కోసం తహసీల్దార్ కు వినతిపత్రం

జయశంకర్ భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల సమష్యాల పరిష్కారం కోసం ఆర్ఐ కి వినతిపత్రం సమర్పించారు. ,అనంతరం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ... మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామజిక హాస్పిటల్ ను 30పడకల నుండి 50పడకలకు పెంచాలని, అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిస్కారం చూపాలని,మహాదేవపూర్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలని, మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ నుండి శివాజీ చావుక్ వరకు రోడ్ వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చెయ్యాలని, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, అభివృద్ధి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, యూరియా కొరత ఇబ్బంది పడుతున్నారు రైతులకు వెంటనే యూరియా నిలువలను అందుబాటులోకి తీసుకురావాలని, కొత్త పింఛన్ల విషయం ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వీడి వెంటనే కొత్త పింఛన్ మంజూరు చేయాలని, కౌలు రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలోనీ ప్రతి మహిళకు నెలకి 2500రూపాయలమహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలని, వికలాంగులకు రు. 6000మరియు చేయూత పింఛన్ లు రు. 4000రూపాయలు ఫించన్ వెంటనే అమలు చెయ్యాలని,ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో, వెంటనే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# రేవంత్ మాస్టర్ మైండ్

## సీబీఐకి అప్పగించడం ద్వారా బీజేపీ కోర్టులోకి బాల్

## కాళేశ్వరం టెన్షన్ తో గులాబీ దళం

హైదరాబాద్, సెప్టెంబర్ 2

కాళేశ్వరం కేసు కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలోకి వెళ్ళింది. కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో కొన్ని వేల కేసులు ఉన్నాయి. ఇప్పటికే జగన్ అక్రమస్తుల కేసు సంవత్సరాలుగా పెండింగ్లోనే ఉంది. ఆయన కూడా బెయిల్ మీదనే ఉన్నారు. వివేక హత్య కేసు కూడా ఇంతవరకు తేలలేదు. ఇవే కాదు ఇంకా చాలా కేసుల్లో కూడా సిబిఐ అడుగులు అంత వేగంగా లేవు. సిబ్బంది కొరత కూడా కేంద్ర దర్యాప్తు సంస్థను తీవ్రంగా వేధిస్తోంది. ఇదే సమయంలో కాళేశ్వరం కేసు సిబిఐ చేతిలోకి వెళ్ళింది.. ఈ కేసు ఇప్పుడు తేలుతుందా? ఇప్పటికిప్పుడు శిక్ష పడుతుందా? అనే ప్రశ్నలు పక్కన పెడితే.. తెలంగాణ ముఖ్యమంత్రిని గులాబీ పార్టీ తక్కువ అంచనా వేసింది. ఇప్పటికీ కూడా రేవంత్ తమను ఏమీ చేయలేరనే ధీమాలోనే గులాబీ పార్టీ ఉందివాస్తవానికి తెలంగాణ ముఖ్యమంత్రి తన రాజకీయ భవిష్యత్తును మొత్తం తమ పార్టీ మీదనే నిర్మించుకున్నాడనే విషయాన్ని గులాబి నేతలు విస్మరిస్తున్నారు.. పింకు పార్టీ ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యవహరించిన తీరు వల్లే ఆయన ఒక్కసారి గా తెలంగాణలో హీరో అయిపోయాడు. కెసిఆర్ కు ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎదిగాడు.. కాంగ్రెసులో గొప్ప గొప్ప నాయకులు ఉన్నప్పటికీ కొడంగల్ శాసనసభ్యుడిని అధిష్టానం ముఖ్యమంత్రి ని చేయాలని భావించిందంటే.. అతని స్టామినా ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు చూస్తున్న రాజకీయ ప్రణామాలను పరిశీలిస్తే తెలంగాణ సీఎం సాధారణ రాజకీయ నాయకుడిగా కాకుండా అసాధారణ వ్యక్తిగా ఎదుగుతున్నట్టు అర్థమవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థ విషయంలో ప్రతిపక్షాలు భయపడి సాధారణ సమ్మతిని కూడా రద్దు చేశాయి. ఇలాంటి స్థితిలో ధైర్యంగా జీవో నెంబర్ 51 ను వెనక్కి తీసుకున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి. కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి తనను తాను.. తన పార్టీని కూడా రక్షించుకోగలను అనే ధీమా అతడిలో ఉంది. ఒక రకంగా ఇది రాహుల్ వల్ల కూడా కాలేదు. రాహుల్ లాంటి వ్యక్తి కేంద్ర దర్యాప్తు సంస్థలను నిందిస్తున్న వేళ.. తెలంగాణ సీఎం వేసిన అడుగులు ఆశ్చర్యకరం. రేవంత్ కంటే కూడా ఢిల్లీలో బలం ఎక్కువగా ఉన్న నాయకుడిగా చంద్రబాబు పేరు గడించాడు. అటువంటి వ్యక్తి కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విషయంలో 2019లో జాగ్రత్త పడితే.. రేవంత్ మాత్రం ఏ మాత్రం భయం లేకుండా వ్యవహరిస్తున్నాడు.. కేంద్ర దర్యాప్తు సంస్థ కాళేశ్వరం విషయంలో ముందుకు వెళితే.. ఒకవేళ అక్కడే ఆగిపోతే తెలంగాణ ముఖ్యమంత్రికి వచ్చే ఇబ్బంది లేదు. అంతేకాదు రాజకీయంగా ఆయనకు అనేకంగా లాభాలు ఉన్నాయి. ఒకవేళ అనుకున్న వలుకుబడితో కేసీఆర్ నిర్దోషి అని చెప్పించుకున్నప్పటికీ.. తన దగ్గర ఉన్న ఆధారాలను తెలంగాణ ముఖ్యమంత్రి మొహమాటం లేకుండా బయటపడతాడు.ఇటీవల నేషనల్ సర్కిల్స్ లో జరిగిన చర్చ ప్రకారం.. కేంద్రంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఏ స్థాయిలో పట్టు ఉందో.. తెలంగాణ ముఖ్యమంత్రి కి కూడా అదే స్థాయిలో పట్టు ఉంది. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో మైండ్ గేమ్ ను ప్రదర్శించిన తెలంగాణ సీఎం.. గులాబీ పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా చేశాడు. చాలామంది అనుకుంటున్నట్టుగా తెలంగాణ త్రీ గోర్జెస్ విషయంలో తెలంగాణ సీఎం టార్గెట్ అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి కాదు. ఇప్పటికీ అతడు రక్షణాత్మక ధోరణిలోనే ఉన్నాడు.. ఒకవేళ ఈ కేసులో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నప్పటికీ.. ఆయన దానిమీద



దృష్టిసారించలేదు. గులాబీ పార్టీపై సానుభూతి పెంచడం ఎందుకు అన్నట్టుగానే తెలంగాణ ముఖ్యమంత్రి వ్యవహరించినట్టు తెలుస్తోంది.. అందువల్లే అత్యంత తెలివిగా బంతిని కేంద్రం కోర్టులో వేశాడు. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇచ్చే విషయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వేం నరేందర్ రెడ్డి కి మినహా మిగతా ఎవరికి కూడా సమాచారం లేదు. అంతేకాదు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కూడా తెలంగాణ ముఖ్యమంత్రి అత్యంత సీరియస్ గా తీసుకున్నాడు. అజహారుద్దీన్ కు ఉన్నట్టుండి ఎమ్మెల్సీ ఇచ్చాడు. ఒకరకంగా ఇది గులాబీ పార్టీకి రేవంత్ ఇచ్చిన మాస్టర్ స్ట్రోక్. అజహారుద్దీన్ కు టికెట్ ఇస్తే దివంగత ఎమ్మెల్యే భార్యను బరిలోకి దింపి గెలుద్దామని.. తద్వారా రేవంత్ పరిపాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని గులాబీ పార్టీ ప్రచారం చేద్దామనుకుంది. కానీ ఆ ప్రచారానికి చెక్ పెట్టాడు రేవంత్.. అంతేకాదు మాజీ క్రికెటర్ కు ఎమ్మెల్సీ ఇచ్చి.. గడచిన ఎన్నికల్లో ఓడిపోయిన నవీన్ యాదవ్ కు టికెట్ కన్ఫామ్ చేశాడు. స్థూలంగా చెప్పాలంటే కాళేశ్వరం ఇప్పట్ల తేలకపోవచ్చు.. కాకపోతే గులాబీ పార్టీ ఒకప్పటి మాదిరిగా ఒకప్పటి మాదిరిగా పనిచేయలేదు. అది తెలంగాణ ముఖ్యమంత్రి వేసిన స్కెచ్.

# మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరటనిస్తాయా?

ముంబై, సెప్టెంబర్ 2,

భారత దేశ ఎదుగుదలను అగ్రరాజ్యం అమెరికా ఓర్వలేకపోతోంది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అయితే గుండెల్లో దడ మొదలైంది. దీంతో ఎలాగైనా భారత్‌ను దెబ్బ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అనేక విధాలుగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. మోదీని లొంగదీసుకోవాలని భావించారు. కానీ కుదరకపోవడంతో ఇప్పుడు ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు టారిఫ్‌లు విధించారు. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం భారత ఎగుమతులపై తీవ్రంగా పడింది. అయితే భారత్ ఇది తాత్కాలికమే అని భావిస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. ఈ క్రమంలో తక్షణ నష్టం జరుగకుండా ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు చేపట్టారు. అయితే ఇవి ఏమేరకు ఊరటనిస్తాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత ఉత్పత్తులపై 50% టారిఫ్స్ విధించామని చెప్పారు. అయితే మనకన్నా ఎక్కువ దిగుమతి చేసుకుంటున్న చైనా జోలికిమాత్రం వెల్లడం లేదు. టారిఫ్‌ల ప్రభావంతో భారత్‌లోని టెక్స్‌టైల్స్, ఆభరణాలు, లెదర్, సీఫుడ్ వంటి రంగాల్లో సుమారు 60 బిలియన్ డాలర్ల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ రంగాలు శ్రామిక?ఆధారితవైనవి కావడంతో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి.ఈ క్రమంలో టారిఫ్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు మోదీ సర్కారు జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. రెండు స్లాబుల జీఎస్టీ వ్యవస్థ (5%, 18%)ను ప్రవేశపెట్టి, దీపావళి నాటికి పన్ను భారం తగ్గించనున్నారు. ఈ సంస్కరణలు దేశీయ వినియోగాన్ని పెంచి, జీడీపీని 0.6% ఉత్తేజితం చేయవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ చర్యలు ఎగుమతి రంగంలో నష్టాలను పూర్తిగా భర్తీ చేయలేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.టారిఫ్‌ల కారణంగా టెక్స్‌టైల్స్, ఆభరణాల వంటి శ్రామిక?ఆధారిత రంగాల్లో ఉద్యోగ నష్టాలు తప్పవు. సూరత్, నోయిడా, తిరుప్పూర్ వంటి ఎగుమతి కేంద్రాల్లో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థికవేత్త సాక్షి గుప్తా జీడీపీ 6% కంటే తగ్గవచ్చని, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ సర్కారు ముందున్న సవాళ్లలో ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం, శ్రామిక రంగాలను కాపాడటం, దేశీయ వినియోగాన్ని పెంచడం ప్రధానమైనవి. వాణిజ్య ఒప్పందాల ద్వారా యూరోప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లలో విస్తరణ, ఎస్ఈజెడ్ సంస్కరణలు, ఎగుమతి ప్రోత్సాహకాలు అవసరం.ఇదే సమయంలో మోదీ "స్వదేశీ" ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ, దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యూహం దీర్ఘకాలంలో ఆత్మనిర్భర భారత్‌ను నిర్మించగలదు. కానీ తక్షణ ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం కష్టం. రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగించేందుకు భారత్ నిర్ణయం దౌత్యపరమైన సవాళ్లను తెచ్చిపెడుతోంది.

# రెండు పడవలపై జగన్ కాళ్లు

విజయవాడ, సెప్టెంబర్ 2,

ఎప్పటికయ్యేది ప్రస్తుతమో..”ఈ సామెతను రాజకీయ నాయకులు నిత్యం పాటిస్తూనే ఉంటారు. పైకి విలువలు.. ఇంకా ఏవేవో పాఠాలు చెబుతారు గాని.. వాళ్ల వరకు వచ్చేసరికి అవన్నీ ఏవి పట్టించుకోరు. జస్ట్ కార్యకర్తల్లో ఆగ్రహాన్ని పెంచడానికి.. సోషల్ మీడియాలో యుద్ధాలు చేసుకోవడానికి తప్ప నాయకుల మాటలు మిగతా విషయాల్లో ఎప్పుడూ ఒక స్టాండ్ మీద ఉండవు. అలా ఉంటే మనదేశంలో రాజకీయాలు ఇలా ఎందుకుంటాయి.. ఇక రాష్ట్రాల్లో అయితే మరి ఘోరం. ప్రాంతీయ పార్టీల్లో అయితే మరింత అధ్వానం. ఇప్పుడు ఈ చర్చ ఎందుకంటే.. ఆగండాగండి అక్కడికే వస్తున్నాం.ప్రస్తుతం మన దేశంలో ఉపరాష్ట్రపతి స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి కదా.. ఎన్డీఏ కూటమి అభ్యర్థిని నిలబెట్టింది. పోటీగా ఇండియా కూటమి కూడా కేంద్రీకృత న్యాయ వ్యవస్థలో కీలకంగా పనిచేసిన వ్యక్తిని బరిలో ఉంచింది.. రెండు పార్టీల మధ్య పోటీ హోరాహోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమి అంత సులువుగా ఉపరాష్ట్రపతి పదవిని ఎన్డీఏ కూటమికి ఇచ్చేలాగా కనిపించడం లేదు. రాహుల్ గాంధీ బీహార్ లో బిజీగా ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పైగా హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో అధికారంలో ఉండడంతో గెలుపు మీద ఇండియా కూటమి ఆశలు పెట్టుకుంది. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, జమ్మూ కాశ్మీర్, ఇంకా కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి . అలాంటప్పుడు గట్టి పోటీ ఇవ్వాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలోని భాగస్వామ్య పార్టీల కూటమి భావిస్తోంది.ఎన్డీఏ కూటమి ఏ అవకాశాన్ని కూడా ఇండియా కూటమికి ఇవ్వద్దు అన్నట్టుగా వ్యవహరిస్తోంది. ఇందులో బాగానే నేరుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి రంగంలోకి దిగి మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. ప్రతిపక్ష నేతలతో మాట్లాడుతున్నారు. ఏపీలో అధికారంలో లేకపోయినప్పటికీ రాజ్యసభలో వైసిపికి చెప్పుకోదగిన స్థాయిలోనే ఓట్లు ఉన్నాయి. పార్లమెంటు స్థానాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ వేసే ఓట్లు కీలకంగా ఉండబోతున్నాయి. అందువల్లే జగన్ ను ఎన్డీఏ నేతలు సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని జగన్ అధికారికంగా ప్రకటించారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి జగన్ కు ఫోన్ చేశారు. దానికి ఆయన ఎన్డీఏ నేతలు తమతో మాట్లాడారని.. వారికి మాట కూడా ఇచ్చానని.. ఇలాంటప్పుడు మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్ట చేసినట్టు జగన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని వైసిపి అధికారిక సోషల్ మీడియా ప్రకటించింది.. అంతేకాదు ఇక్కడ



జగన్ ను సర్వ పరిత్యాగి గా ప్రకటించింది. “జగన్ కు వ్యక్తిగతంగా సుదర్శన్ అంటే చాలా గౌరవం. న్యాయ వ్యవస్థ ద్వారా సుదర్శన్ రెడ్డి ప్రజలకు అపరమైన సేవలు అందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వలేకపోతున్నందుకు అన్యదా భావించవద్దని జగన్ బాధపడుతున్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్యస్ఫూర్తి ని కాపాడేందుకు సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా ఆయనకు మద్దతు ఇవ్వకపోవడం పట్ల జగన్ బాధపడుతున్నారని” వైసిపి అధికారిక సోషల్ మీడియా సన్నాయి నొక్కులు నొక్కింది.ప్రజాస్వామ్య పరిరక్షణకు.. ప్రజల సమస్యల పరిష్కారానికి సుదర్శన్ రెడ్డి కృషి చేశారని జగన్ చెబుతున్నప్పుడు.. కచ్చితంగా ఆయనకు మద్దతు ఇవ్వచ్చు కదా.. ముందుగానే ఎన్ డి ఏ నాయకులు సంప్రదింపులు జరిపారని చెబుతున్న జగన్.. ఇదే విషయాన్ని ఎందుకు బయటకు చెప్పలేదు. సుదర్శన్ రెడ్డి ఫోన్ చేసిన విషయాన్ని గొప్పగా చెప్పుకున్న జగన్.. ఎన్డీఏ నేతలు తనతో మాట్లాడిన మాటలను మాత్రం చెప్పలేకపోయారు. దీనిని బట్టి మద్దతు ఇస్తానని ముందుగానే జగన్ క్యాంప్ నుంచి సంకేతాలు వెళ్లాయని.. దానికి ఎన్ డి ఏ నేతలు కూడా సుముఖత వ్యక్తం చేశారని.. పైగా కేసుల భయం కూడా ఉంది కాబట్టి.. తప్పనిసరి పరిస్థితుల్లో జగన్ ఎన్ డి ఏ అభ్యర్థికి జై కొట్టారని టిడిపి నేతలు అంటున్నారు. ఒకవేళ ఇండియా కూటమి అభ్యర్థికి గనుక జగన్ మద్దతు ఇస్తే పరిస్థితి మరో విధంగా ఉండేదని.. ఈ పరిస్థితిని గమనించి జగన్ ఎన్ డి ఏ కు ప్లేట్ ఫిరాయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. తను జైలుకు వెళ్లకుండా ఉండడానికి రెండు పడవల ప్రయాణం చేస్తున్నారని టిడిపి నేతలు దుయ్యబడుతున్నారు.

# కవితపై చర్యలు తప్పవా...

హైదరాబాద్, సెప్టెంబర్ 2,

కల్వకుంట్ల కవిత మరోసారి బీఆర్ఎస్ పై బాణం ఎక్కుపెట్టారు. అయితే ఈసారి నేరుగా పేర్లు బయటపెడుతూ విమర్శలు చేయడంతో పార్టీ రాజకీయంగా ఇబ్బందుల్లో పడినట్లయింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈసారి నేరుగా హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఆమె మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు, ముగ్గురు నేతలు కలసి కేసీఆర్ పై కుట్రలకు పాల్పడ్డారని కల్వకుంట్ల కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావుది కీలక పాత్ర అని ఆమె చెప్పారు. వీరిద్దరి వెనక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, వారిని కాపాడుతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. తాను ఇప్పుడు మాట్లాడితే తన వెనక ఎవరో ఉన్నారంటారని, కానీ ఆ అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువుగా మారారని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నదీ వారేనని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుడిని చేస్తూ కేసీఆర్ పై సీబీఐ విచారణ చేసిందని, తన కడుపు మండిపోతుందని ఆమె ఆవేదన చెందారు. తన తండ్రికి డబ్బు, తిండిపై ఏనాడూ ఆశ లేదని, కేసీఆర్ పరువు పోతే ఆ బాధ తమకు ఉంటుందని చెప్పుకొచ్చారు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్ రావుది కీలక పాత్ర అని అన్నారు. అందుకే నాడు హరీశ్ రావు ను నాడు నీటిపారుదల శాఖ మంత్రిగా తొలగించారని చెప్పారు. తనను అడ్డుకుంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. హరీశ్ రావు, సంతోష్ రావు వల్లే తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ఈ పరిస్థితి దాపురించిందని ఆమె ఆవేదన చెందారు. కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని వీళ్లిద్దరూ భారీగా ఆస్తులు కూడబెట్టారన్న కవిత, వారిద్దరికీ డబ్బులు మాత్రమే కావాలని ఆవేదన చెందారు. అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఎక్స్ లో స్పందించింది. హరీశ్రావును ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పేర్కొంది. కవిత కామెంట్స్ తర్వాత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు బీఆర్ఎస్ నేతలు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ తో పాటు మధుసూదనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ తో సమావేశమై కవిత వ్యాఖ్యలపై చర్చిస్తున్నారు. కవితపై ఇక చర్యలకు దిగే అవకాశముందని తెలిసింది.

బావతోనే యుద్ధం

కవిత చేస్తున్న వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. తాజాగా తన బావ, మాజీ మంత్రి, సొంతపార్టీలో అత్యంత కీలకనేత హరీష్ రావు పైనే తీవ్ర ఆరోపణలు చేసి పొలిటికల్ హీట్ పీక్స్ కు తీసుకెళ్లారు. అంతేకాదు ఎంపీ సంతోష్ పై కూడా తీవ్ర స్దాయిలో విరుచుకుపడ్డారు కవిత. కాలేశ్వరం నిర్మాణంలో హరీష్ రావు అవినీతికి పా?ల్పడలేదా.. అంటూ విమర్శలు మొదలు పెట్టిన కవిత సంతోష్ ,హరీష్ రావు ఇద్దరూ కలసి తన తండ్రి కేసీఆర్ పై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి వీరిద్దరి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ రెచ్చిపోయారు. బీఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ పార్టీలో కీలక నేతలు, కేసీఆర్ కు అత్యంత సన్నిహితులు. హరీష్ రావు అయితే ఇంక చెప్పక్కర్లేదు. పార్టీలో కేసీఆర్ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునేది కేటీఆర్, హరీష్ లే. మరి అంతలా పార్టీకి విధేయతగా ఉండే హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాదు, తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ తుఫాన్ కు కారణమైయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాజాగా సిబిఐ ఎంక్వరీకి సిఫార్సు చేసింది



కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై మీడి?యా సమావేశం ఏర్పాటు చేసిన కవిత, బిఆర్ ఎస్ కు మద్దతుగా మాట్లడుతారని అంతా అనుకున్నారు. టార్గెట్ కాంగ్రెస్ గా ఆమె ప్రసంగం ఉంటుందని ఊహించారు. కానీ అందరి లెక్కలు తలకిందులైయ్యేలా సొంత పార్టీ బీఆర్ ఎస్ పై , నేరుగా బావ హరీష్ రావులనే విమర్శలతో ఢీ కొట్టింది కవిత.గతంలో బీఆర్ ఎస్ లో నెలకొన్న అసంతృప్తిపై కేసీఆర్ కు కవిత రాసిన లేఖతో మొదలై చిచ్చు, తాజాగా హరీష్ రావు,సంతోష్ పై చేసిన విమర్శలతో అగ్నిపర్వతం బద్దలైనట్లుగా సెగలు పుట్టిస్తోంది. తన తండ్రికి లేఖ, లీక్ తరువాత మీడియాతో మాట్లడిన కవిత బిఆర్ఎస్‌లో తన తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయని, ఆ దెయ్యాల వల్ల పార్టీ నష్టపోతోందని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తరువా?త అనేకసార్లు నేరుగా పార్టీపై విమర్శలు చేసినప్పటికీ ఒక్క జగదీష్ రెడ్డి ప్రస్తావన తప్ప, బీఆర్ ఎస్ లో ఎవరినీ పేర్లు చెప్పలేదు. నేరుగా పేర్లు ప్రస్తావించి తీవ్ర స్థాయిలో విమర్శించలేదు. తాజాగా కవిత మాట్లడుతూ హరీష్ ,సంతోష్ వారి స్వార్థం కోసం తన తండ్రిని వాడుకున్నారని, ఇప్పుడు సిబిఐ ఎంక్వరీ వరకూ పరిస్దితి తీసుకొచ్చారని విరుచుకుపడ్డారు. కవిత తాజాగా విమర్శల నేపథ్యంలో బిఆర్ ఎస్ లో విభేదాలు పీక్స్ చేరుకున్నాయని క్లారిటీ వచ్చినట్లయ్యింది. అంతేకాదు సొంత బావ హరీష్ రావుతో ఇకపై డైరెక్ట్ పొలిటికల్ వా?ర్ కు తాను సిద్దంగా ఉన్నాననే సంకేతాలిచ్చినట్లుగా తెలుస్తోంది. ఈరోజు వరకూ కేటీఆర్ కు కవితకు మధ్య చెడిందని, కేటీఆర్ పై కక్షతోనే ఇలా మాట్లడుతోందనే ఊహాగానాలకు చెక్ పెట్టేలా తెరపైకి హరీష్ పేరు తెచ్చి, నా కక్ష అన్నపై కాదు బావపై అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో ఓ క్లారిటీ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. కవిత వ్యాఖ్యలు తరువాత బీఆర్ ఎస్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కేసీఆర్ పై సిబిఐ ఎంక్వరీ వేసిన తరువాత బిఆర్ ఎస్ పార్టీ ఉంటే ఎంత , పోతే ఎంత.. అంటూ కవిత అన్న మాటలు ఏకంగా పార్టీనేతల్లో తీవ్ర ఆగ్రహనికి కారణమైనట్లు తెలుస్తోంది. కవిత వర్సెస్ హరీష్ రావు వివాదంలో పార్టీ మద్దతు హరీష్ కే నంటూ బిఆర్ ఎస్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా క్లారిటీ ఇస్తోంది. ఇదిలా ఉంటే కాలేశ్వరం పై సిబిఐ అంటూ కాంగ్రెస్ పా?ర్టీ ఇచ్చిన ఊహించని షాక్ లో ఉన్న బిఆర్ ఎస్ నేతలకు అంతకు మించి అన్నట్లుగా తాజాగా కవిత చేసిన విమర్శలపై హరీష్ రావు, సంతోష్ లు ఎలా స్పందిస్తారో చూడాలి.

## 12 గంటల పాటు తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 12గం పాటు మూసివేయనున్నారు.సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై సెప్టంబర్ 8న సోమవారం వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టంబర్ 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. కాగా ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభవుతుంది.సెప్టంబర్ 7న ఆర్జితసేవలు రద్దుచంద్రగ్రహణం కారణంగా సెప్టంబర్ 7వ తేదీ ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.సెప్టంబర్ 7న తిరుమలలో అన్నప్రసాద వితరణ కేంద్రాలు మూతచంద్రగ్రహణం కారణంగా సెప్టంబర్ 7న ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి తిరుమలలో అన్నప్రసాదాల వితరణ వుండదు. తిరిగి సెప్టంబర్ 8వ తేది ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపీణి పున: ప్రారంభమవుతుంది.ఈ సందర్భంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, ఎస్వీ ఉద్యోగుల క్యాంటీన్, శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, పీఏసీ-2 లలో అన్నప్రసాదాల వితరణ ఉండదు.భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబర్ 7 సాయంత్రం 4.30 గంటల నుండి పంపీణి చేయనున్నారు. ఇందులో భాగంగా శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభవోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్లను అందిస్తారు.శ్రీవారి భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది.

## 21 నుంచి బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 2, (న్యూస్ పల్స్)

తెలంగాణలో మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ బతుకమ్మ. తొమ్మిది రోజులు జరిగే ఈ వేడుకలో ప్రతి రోజు వేర్వేరు పువ్వులతో అలంకరించిన బతుకమ్మను మహిళలు సాంప్రదాయ వేషధారణలో సమర్పిస్తారు. పాటలు, నృత్యాలతో సంతోషాన్ని పంచుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 21న రామప్ప ఆలయంలో ప్రారంభమై.. 30న పరేడ్ లో ముగుస్తాయి. ఇక ‘ఫ్లోటింగ్ బతుకమ్మ’ కార్యక్రమం, అంతర్జాతీయ అతిథుల భాగస్వామ్యం ద్వారా పండుగను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయనున్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కలుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ఆతృతగా ఎదురుచూసే పండుగల్లో బతుకమ్మ ఒకటి. ఇది కేవలం పూలతో చేసే ఆరాధన మాత్రమే కాకుండా.. సాంస్కృతిక ఉత్సవం, సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే ఒక వేదికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ ప్రోత్సాహం పెరిగింది. ఇప్పుడు ఈ పండుగను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించి.. ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది బతుకమ్మ ఉత్సవాలు సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభమై 30 వరకు జరగనున్నాయి. మొదటి రోజు వరంగల్ జిల్లా రామప్ప ఆలయంలో వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. 27వ తేదీన హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ కార్నివాల్ నిర్వహించనున్నారు. 28న పదివేల మంది మహిళలు పాల్గొనే భారీ సంబరాలు జరుగుతాయి.29న పీపుల్స్ ప్లాజాలో పోటీలు నిర్వహించగా, 30న బతుకమ్మ పరేడ్‌తో ఉత్సవాలు ముగియనున్నాయి. ప్రభుత్వం ఈసారి బతుకమ్మ పండుగను ప్రపంచ దృష్టికి తీసుకెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. హుస్సేన్‌సాగర్‌లో ‘ఫ్లోటింగ్ బతుకమ్మ’ కార్యక్రమం నిర్వహించి పర్యాటకులను ఆకర్షించనుంది. అంతేకాకుండా అంతర్జాతీయ ప్రముఖులను ఆహ్వానించి వారిని వేడుకల్లో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. విమానయాన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చి బతుకమ్మ పండుగ విశేషాలను జాతీయస్థాయిలో ప్రచారం చేయనున్నారు.బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు సాగుతుంది. ప్రతి రోజు ప్రత్యేకంగా వేరువేరు పువ్వులను ఉపయోగించి బతుకమ్మను అలంకరిస్తారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో చేరి, పాటలు పాడుతూ, చిందులు వేస్తూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొంటారు. పూలతో తయారు చేసే ఈ ఆరాధన, ప్రకృతితో మమేకమవుతూ భూదేవికి సమర్పించే ఒక సాంస్కృతిక ప్రతీకగా భావించబడుతుంది.పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. ఈ వేడుకల ద్వారా తెలంగాణ ప్రత్యేకతను దేశ విదేశాలకు పరిచయం చేస్తామని తెలిపారు. బతుకమ్మతో పాటుగా పర్యాటక ప్రదేశాలకు కూడా విస్తృత ప్రచారం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా.. అలయ్ బలయ్ కార్యక్రమం కూడా దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించారు. ఈ ఉత్సవం ప్రేమ, స్నేహం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్రపతి ప్రశంసించారు.

## పొంచి ఉన్న ప్రమాదం


హైదరాబాద్, సెప్టెంబర్ 2,

తెలంగాణను భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో పాటు క్లైడ్ బరస్ట్ జరగడంతో కొన్ని జిల్లాల్లో నీరు నిలిచిపోయింది. అనేక ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. వరద నీరు ఇంకా తొలిగిపోలేదు. ఇంకా కొన్ని ప్రాంతాలు నీటిలోనే నానుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరద నీరు తొలిగిపోలేదు. కొద్దిగా శాంతించిన చోట ఇళ్లలో బురద పేరుకుపోయింది. దీంతో వ్యాధుల వ్యాప్తి జరిగే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. కలుషిత నీరు తాగడంతో పాటు దోమల కారణంగా అనేక రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మరియు వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. నదులు, వాగులు, కాల్వలు ఉప్పొంగాయి. రైల్వే ట్రాక్ లు కూడా కొట్టుకుపోయాయి. పంట పొలాలల్లో ఇసుక మేట వేసింది. ఇళ్లలోకి నీరు చేరి బురద మయంగా మారింది. ఇప్పుడిప్పుడే పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు కొందరయితే మరికొందరు వరద నీటిలోనే ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. మెదక్ జిల్లాలో రెండు రోజుల పాటు అరవై సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ చెప్పింది. ఇళ్లూ, వాగులూ ఏకమయ్యాయి. అయితే ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినా వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన అధికంగా ఉందివరదల తర్వాత ఎక్కడైనా వ్యాధులు సులువుగా సంక్రమిస్తాయి.కలుషిత నీటిని తాగడం వల్ల, దోమల కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయి. అందులోనూ పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణించడంతో జంతు కళేబరాలనుంచి వచ్చే ఇన్ ఫెక్షన్లు కూడా మనుషులకు సోకే ప్రమాదముంది. ప్రజారోగ్యం ఇప్పుడు ప్రమాదంలో పడినట్లయింది. వరద నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తితో చికెన్ గున్యా, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అలాగే రక్షిత మంచినీటిని వరద బాధితులకు కొన్ని రోజుల పాటు అందచేయాలని కోరుతున్నారు. పారిశుద్ధ్యం దెబ్బతినడం, అపరిశుభ్రవాతావరణంతో రోగాలు సంక్రమించే అవకాశముందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## వైఎస్సార్ కు నివాళులర్పించిన వైఎస్ జగన్

కడప

ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఘన నివాళులర్పించారు. ప్రత్యేక ప్రార్ధనల్లో వైఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు,



వైఎస్సార్సీపీ నేతలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వైఎస్సార్ ను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు.

## ఆకట్టుకున్న పోలీసు జాగిలాల ప్రదర్శన

మంగళగిరిమంగళగిరి ఆరో బెటాలియన్ ప్రాంగణంలో 22వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. హోంమంత్రి అనిత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 31 పోలీసు జాగిలాల ప్రదర్శన, విన్యాసాలు అందరిని అకట్టుకున్నాయి. హోం మంత్రి అనిత మాట్లాడుతూ జాగిలాల ప్రదర్శన, వాటి క్రమశిక్షణ చూస్తే ఆశ్చర్యం కలిగింది. మూగ జీవాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బందికి అభినందనలు. మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పని అద్భుతం. ప్రతి జాగిలానికి రెండు అంశాల్లో శిక్షణ ఇవ్వడం ఇదే తొలిసారి.. వంద ఎకరాల్లో అప్పా నిర్మాణం చేయాలని నిర్ణయించాం. రేపల్లెలో యువతిపై అత్యాచారం ఘటనలో ఎలాంటి ఆధారం దొరకలేదు. డాగ్ స్క్వాడ్ వచ్చి ఆనవాళ్లు గుర్తించాక 36 గంటల్లో పట్టుకున్నారు. పోలీసు జాగిలాల శిక్షణతోపాటు వాటి సంరక్షణపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఏపీ పోలీసు చరిత్రలో సరికొత్త శిక్షణ ఇచ్చాం. డ్రగ్స్ ను కూడా గుర్తించేలా జాగిలాలకు శిక్షణ ఇచ్చాం. గంజాయి, డ్రగ్స్ పూర్తిగా నిరోధించేలా కార్యక్రమాలు చేపట్టాం. నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేశాం.

## హరీష్ కు సోషల్ మీడియా సపోర్ట్

మెదక్ సెప్టెంబర్ 2,

కాళేశ్వరం అవినీతిపై సిబిఐ ఏం తేల్చనుందో పక్కనపెడితే, ఆ సిబిఐ ప్రభావం ఆదిలోనే బిఆర్ఎస్ పార్టీలో పెను దుమారం రేపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అదే పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై చేసిన విమర్శలతో పార్టీలో ఊహించని పరిణామాలు చకచకా జరిగిపోతున్నాయి. ఇన్నాళ్లు భరించాం, కేసీఆర్ కూతురు కాబట్టే ఊరుకున్నాం. ఇంక చాలు, కవితపై చర్యలు తీసుకోవాల్సిందేనంటూ ఓ వైపు పార్టీ నేతలు అధినేతపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంటే.. మరోవైపు కవిత విమర్శల తరువాత బిఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా మాత్రం కవితను దూరం పెట్టేసింది. హరీష్ రావుపై కవిత తీవ్ర స్దాయిలో విమర్శలు చేసిన కొద్దిసేపటికే బీఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా చీ లో ఆశక్తికర పోస్ట్ పెట్టింది. హరీష్ రావు నిన్న అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పై అధికార పార్టీ విమర్శలకు తిప్పికొడుతున్న వీడియో పోస్ట్ చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్ అంటూ హరీష్ రావు ను ఓ రేంజిలో పైకెత్తింది. సింహం సింగిల్ గానే వస్తుందన్నట్లుగా కాళేశ్వరంపై కాలేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ సాక్షిగా ఆధారాలతో సహా తిప్పికొడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు అంటూ వీడియో పోస్ట్ చేసింది బిఆర్ ఎస్ పార్టీ..బీఆర్ ఎస్ పోస్ట్ చేసిన వీడియోలో హరీష్ రావుకు ఓ రేంజ్ లో ఎలివేట్ చేసారు. కాలేశ్వరం రిపోర్టులో 600 పేజీలకు , ఒక్కొక్క అక్షరానికి నేను సమాధానం చెబుతానంటూ హరీష్ రావు , కాంగ్రెస్ నేతలకు ఇచ్చిన కౌంటర్ డైలాగ్ తో , వరుస పంచ్ లతో ఆ వీడియో ఉంది. ఓవైపు కేసీఆర్ కుమార్తె, ఆపార్టీ ఎమ్మెల్సీ కవిత, హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన కొద్ది సేపటికే హరీష్ ను ఆకాశానికెత్తడంతో ఓ క్లారిటీ ఇచ్చేసింది. ఎవరు ఏమాన్నా.. బిఆర్ ఎస్ మద్దతు హరీష్ రావుకే ఉ ంటుందని క్లారిటీ ఇచ్చినట్లయింది. బిఆర్ ఎస్ పోస్ట్ క్రింద అంతే స్దాయిలో హరీష్ రావుకు మద్దతుగా బిఆర్ ఎస్ క్యాడర్ కామెంట్స్ చేయడం ఆశక్తిగా మారింది. తెగేదాకా లాగేశారు.. ఇక మిగిలింది యాక్షన్ తీసుకోవడం మాత్రమే. ఆలస్యం వద్దూ.. ప్రకటన చేయడం ఖాయమంటూ , కవితపై వేటు తప్పదనే వార్తలు చక్కర్లు కొడుతున్న నేపధ్యంలో బిఆర్ ఎస్ సోషల్ మీడియా సైతం హరీష్ కు మద్దతు పలకడంతో కవిత ఇకపై అధికారికంగా కూడా ఒంటరే అనే భావన క్యాడర్ లోకి తీసుకెళ్లింది బిఆర్ ఎస్ . ఇదిలా ఉంటే బిఆర్ ఎస్ అధికారిక వాట్సప్ గ్రూపులలో సైతం కవితను అవమానించేలా బిఆర్ ఎన్ పార్టీ వ్యవహరించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా బిఆర్ ఎస్ నేతలు మీడియాతో మాట్లడిన కామెంట్స్, వీడియోలు బీఆర్ ఎస్ అధికారికి వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తారు. మీడియాకు ఈ గ్రూపుల ద్వారానే సమాచారం ఇస్తారు. తాజాగా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూపులో హరీష్ రావుపై కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేయడం , చేసిన కొద్ది సేపటికే డిలీట్ ఆల్ కొట్టడం చకచకా జరిగిపోయాయి. అంతేకాదు కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన కవిత పీర్ ను కూడా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూప్ ల నుంచి రిమూవ్ చేసేశారు. ఇలా బిఆర్ ఎస్ మీడియా రెండుగా చీలిపోయింది. కవిత తనకంటూ వేరే కుంపటి పెట్టుకోక తప్పని పరిస్దితిని తీసుకొచ్చేశారు. సోషల్ మీడియాలో దూరం పెడుతున్నారంటే దాదాపు కవితపై వేటుకు సిద్దంగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చేశారనే వార్తలకు బలం చేకూరుతోంది. బీఆర్ ఎస్ నుండి కవితను సాగనంపేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. సొంత పార్టీలో ఉ ంటూ,పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతూ .. పార్టీ నేతలనే విమర్శిస్తే ఊరుకుంటుదా అధిష్టానం అనే వాదనలు ఓవైపు. ఇన్నాళ్లు చూసి చూడనట్లు ఉన్నాం కాదా.. ఇప్పుడూ అలాగే లైట్ తీసుకుందామనే సలహాలు మరోవైపు, ఇవన్నీ ఒకెత్తైతే నేరుగా హరీష్ రావుపై తీవ్ర విమర్శల తరువాత కూడా కవితను వెనకేసుకొస్తే హరీష్ రావు గుడ్ బైయ్ చెప్పేస్తారనే భయం మరోవైపు.. ఇలా ఇవ్నీ లెక్కలు వేశాక, అతి త్వరలో కవితపై చర్యలు తీసుకోక తప్పేలా లేదని బల్లగుద్ది మరీ చెబుతున్నారు సొంత పార్టీ నేతలు.

## సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్

హైదరాబాద్ కాళేశ్వరం కమిషన్ నివేదికపై సీబీఐ విచారణ జరిపించాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి హైకోర్టు బ్రేక్ వేసింది. కాళేశ్వరం రిపోర్టు పై హైకోర్టులో కేసీఆర్, హరీశ్రావు పిటిషన్లపై విచారణ జరిగింది. ఏజీ మాట్లాడుతూ కాళేశ్వరం కేసును సీబీఐకి ఇస్తున్నామని అన్నారు. సీబీఐ దర్యాప్తునకు కమిషన్తో సంబంధం లేదని అన్నారు. హైకోర్టు వ్యాఖ్యానిస్తూ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దు. తదుపరి విచారణ వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7కు వాయిదా వేసింది. వెకేషన్ తర్వాత వింటామని న్యాయమూర్తులు అన్నారు.

## కవిత వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే దానం

హైదరాబాద్ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై స్పందించారు. హరీశ్రావు, సంతోష్ వెనక రేవంత్ ఉన్నాడనేది రాజకీయ ఆరోపణ మాత్రమే. కాళేశ్వరంపై లోతైన విచారణ జరగాలి. కాంట్రాక్టర్ల వ్యవహారంపై విచారణ జరగాలి. ఇలాంటి కేసుల్లో రాజకీయ నేతలను మాత్రమే, బలిపశువులను చేయడం సరికాదని అన్నారు. కొందరు అధికారుల దగ్గర వందల కోట్లు బయటపడుతున్నాయి.

# రేవంత్ మాస్టర్ ప్లాన్



హైదరాబాద్, సెప్టెంబర్ 2,

రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం. రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు. అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి. ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది. అలాంటి రాజకీయం ప్రారంభం కాక ముందే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నారు. సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం. రాహుల్ సహా ఎంతో మంది అలాంటి విమర్శలు చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత తీవ్ర కేసుగా పరిగణిస్తున్న కాళేశ్వరంను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాళేశ్వరంలో తీవ్రమైన అవినీతి ఉ ందని లక్ష కోట్ల స్కాం అని చెబుతున్న కాంగ్రెస్ ఇందులో కీలకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. కానీ అ అవకాశాన్ని వదులుకుంది. బీజేపీ గుప్పిట్లో పెట్టేందుకు సిద్ధమయింది. రేవంత్ రెడ్డి రాజకీయాలను ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. తెలంగాణలో ముఖాముఖి పోటీ ఉంటేనే కాంగ్రెస్ కు మేలు అని ఆయన భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నరా?. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో నేరుగా కేసీఆరే తప్పు చేశారని వచ్చింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేస్తే మొదటగా కేసీఆరే ఇబ్బంది పడతారు. తమ చేతికి మట్టి అంటకుండా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేశారన్న అభిప్రాయాన్ని కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రెండు రకాలుగా ప్రయోజనాలు కల్పించనుంది. కేసీఆర్ ను జైలుకు పంపాలన్నది ఆయన పొలిటికల్ టార్గెట్లలో ఒకటి. కానీ ఆయన నేరుగా చర్యలు తీసుకోలేరు. ఏ కేసులో అరెస్టు చేసిన అది రాజకీయ కక్ష సాధింపుగా ప్రజల్లోకి వెళ్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ప్లస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి మైనస్ అవుతుంది.అదే బీజేపీకి చాయిస్ ఇవ్వడం వల్ల .. చర్యలు తీసుకుంటే తనత టార్గెట్ ?చ్ అయినట్లుగా అవుతుంది. ఒక వేళ బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే.. అది కూడా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని..తాము సీబీఐకి ఇచ్చినా పట్టించుకోవడం లేదని.. ఆరోపించవచ్చు. అప్పుడు ఆ రెండు పార్టీలని ఒకే గాటన కట్టి.. తమ రాజకీయ ప్రయోజలను కాపాడుకోవచ్చు. రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహంతోనే ఈ విషయాన్ని సీబీఐకి సిఫారసు చేశారని అర్థమవుతుంది. సీబీఐ విచారణ ప్రారంభమైన తర్వాతే చాలా అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరో వైపు కాళేశ్వరం' కేసును సీబీఐకి అప్పగిస్తూ కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రెండు రోజుల పాటు ఆందోళనలకి దిగాలని పిలుపునిచ్చారు. దీనిపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్పెషల్ టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించికి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి.. నదీ జలాలను ఆంధ్రాకు తరలించాలని రేవంత్ కుట్రలు చేస్తున్నారని, ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రని, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అన్నారు. నిన్నటి దాకా సీబీఐకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చారని.. దాని వెనకున్న శక్తులు, వాటి ఉద్దేశం ఏంటో ప్రజలకి తెలియజెప్పాలని పార్టీ శ్రేణులకి నిర్దేశించారు. కేసులు, అరెస్టులు బీఆర్ఎస్‌కి కొత్త కాదని.. న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఎంతటి ఆరోపణలనైనా ఎదుర్కొంటామని కేటీఆర్ అన్నారు. ఇక కేటీఆరే స్వయంగా పిలుపునివ్వడంతో మండల, జిల్లా స్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకాలు, బైక్ ర్యాలీలు చేయడం మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే కేటీఆర్ ఇదే విషయంపై చేసిన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ.. 'రాహుల్ గాంధీ, మీకు మీ సీఎం ఏం చేస్తున్నారో తెలుసా? కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారు. ఏ సీబీఐనైతే బీజేపీ 'ప్రతిపక్షాల నిర్మూలన సెల్' అన్నారో అదే సీబీఐకి అప్పగించారు. అయితే ఎలాంటి కుట్రలు చేసినా న్యాయపరంగా, రాజకీయంగా పోరాడుతూనే ఉంటాం. న్యాయవ్యవస్థపై, ప్రజలపై మాకు పూర్తి నమ్మకం ఉంది' అని కేటీఆర్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. అలాగే ఈ ట్వీట్‌కి రాహుల్ గాంధ 2024లో రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ స్క్రీన్ షాట్‌ని కూడా ట్యాగ్ చేశారు.

## మంత్రిగా మహ్మద్ అజారుద్దీన్

హైదరాబాద్, సెప్టెంబర్ 2,

టీమిండియా మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవుతున్నారు. తెలంగాణ కేబినెట్ ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ కోటా కింద అజారుద్దీన్ ను శాసనమండలి కి నామినేట్ చేయాలని నిర్ణయించడంతో మంత్రి పదవి ఖాయమని చర్చ ఊపందుకుంది. కొన్ని వారాల కిందట తాను జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానని అజారుద్దీన్ ప్రకటించడంతో పార్టీ నేతలు సైతం ఆశ్చర్యపోయారు. ఆయనకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓడిపోయిన తర్వాత ఆయన మరోసారి బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. వాస్తవానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ సీటు ఖాళీ అయింది. దాంతో తాను మళ్లీ పోటీ చేస్తానని, అధిష్టానం తనకే సీటు ఇస్తుందని అజారుద్దీన్ పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను సైతం అజారుద్దీన్ కలిసి చర్చించడం కలిసొచ్చింది. ఎమ్మెల్సీ పదవికి నామినేట్ కావడంపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. అజారుద్దీన్ సోషల్ మీడియా ఎక్స్ లో ఇలా రాసుకొచ్చారు. "తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవికి నామినేట్ చేయాలన్న కేబినెట్ నిర్ణయాన్ని నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కె.సి. వేణుగోపాల్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కూడా ధన్యవాదాలు తెలిపారు. "నేను పార్టీకి నిజాయితీగా, అంకితభావంతో ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను" అని అజారుద్దీన్ రాసుకొచ్చారు. ఐఏఎన్ఎ స్ఓ నివేదికలో



అజారుద్దీన్ ఎమ్మెల్సీగా నామినేట్ అవ్వడం ద్వారా రాష్ట్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయనకు మార్గం సుగమం అవుతుందని పేర్కొంది.

తెలంగాణలో ఎంతమంది మంత్రులు ఉన్నారు

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 14 మంది మంత్రులు తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నారు. ఇంకా ముగ్గురికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే ముందు మహ్మద్ అజారుద్దీన్ ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ నుంచి ఎంపీగా (2009-2014) చేశారు. 2019లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 27వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, 62 ఏళ్ల మహ్మద్ అజారుద్దీన్ భారత్ తరఫున 99 టెస్టులు, 334 వన్డే మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన టెస్టుల్లో 6215 పరుగులు, వన్డేల్లో 9378 పరుగులు చేశారు

## 2వేల 200 కోట్లతో ఆలయాలకు మాస్టర్ ప్లాన్

హైదరాబాద్, సెప్టెంబర్ 2,

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి భారీ ప్రణాళికలను రూపొందిస్తోంది. భవిష్యత్తులో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలను అమలు చేయనుంది. దేవాలయాల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం దేవాదాయ శాఖ రూ. 2,202.35 కోట్ల వ్యయాన్ని అంచనా వేసింది. ఇందులో బాసర, భద్రాచలం, జోగులాంబ సహా 8 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నారు. ధర్మపురిలోని లక్ష్మీనర్సింహస్వామి, మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయాల అంచనా వ్యయంపై స్పష్టత రావాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా రాష్ట్రంలోని దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న సౌకర్యాలు సరిపోకపోవడంతో ఈ మాస్టర్‌ప్లాన్ అవసరం అని ప్రభుత్వం భావించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్‌రావు ఈ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేస్తున్నారు. ఈ ప్రణాళికల్లో భాగంగా రహదారుల విస్తరణ, పార్కులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదాన కేంద్రాలు, అగ్నిమాపక సేవలు, క్యూలైన్ కాంప్లెక్స్‌లు, బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం వసతులు కల్పించనున్నారు. బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 189.10 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించి, ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 696.25 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని మూడు విడతల్లో రూ. 350 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయింది, కలెక్టర్ నుంచి తుది ప్రతిపాదనలు అందాల్సి ఉంది. ఇవే కాకుండా, రాష్ట్రంలోని ఇతర దేవాలయాలకు కూడా మాస్టర్‌ప్లాన్‌లు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రణాళికల అమలుతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చడంలో దోహదం చేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై మరిన్ని వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది.

## లోకల్ కండిషన్స్ ఫాలో అవ్వాల్సిందే

హైదరాబాద్, సెప్టెంబర్ 2,

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉ ంచుకొని ప్రత్యేక రిజర్వేషన్ విధానం అమల్లో ఉంది. ఇది స్థానిక, స్థానికేతర విద్యార్థుల మధ్య సమాన అవకాశాలను కల్పించడానికి రూపొందించబడింది. ముఖ్యంగా వైద్య విద్య చదవాలనుకునే వారికి సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించబడతారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం నాలుగేళ్ల విద్యను రాష్ట్రంలోనే అభ్యసించాలి. ఇది వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను చీఫ్ జస్టిస్ బీఆర్ గవాన్ నేతృత్వంలోని ధర్మాసనం పక్కన పెడుతూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. తెలంగాణలో వైద్య విద్యలో స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న అంశంపై సుదీర్ఘకాలంగా చర్చ సాగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ తీర్పులో వెల్లడించింది. దీని వ్ ఎంసీహెచ్, ఎంఎస్, ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యం లభిస్తుంది. కనీసం నాలుగేళ్లపాటు ఆ రాష్ట్రంలో చదివినవారే స్థానికులుగా అర్హత సాధిస్తారని కోర్టు స్పష్టం చేసింది. దీంతో తెలంగాణలో చదివిన విద్యార్థులకే మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందడంలో అధిక అవకాశం ఉ ంటుంది. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు మాత్రం కేవలం ఆల్ ఇండియా కోటా కింద లభించే 15 శాతం సీట్లకే అర్హులు అవుతారు. మిగిలిన 85 శాతం సీట్లు పూర్తిగా స్థానిక విద్యార్థులకే కేటాయించబడతాయి. న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం వైద్య విద్య ఒక రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుసంధానమై ఉ ంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను పూరించాలంటే.. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. ఈ తీర్పుతో తెలంగాణలో చదువుకున్న వారికి మెరుగైన అవకాశాలు లభించగా.. ఇతర రాష్ట్రాల విద్యార్థులకైతే ప్రవేశ అవకాశాలు తగ్గిపోతాయి. ప్రస్తుతం తెలంగాణలోని విద్య, ఉద్యోగాల్లో 95 శాతం సీట్లు స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తారు. మిగిలిన 5 శాతం సీట్లు స్థానికేతర విద్యార్థులకు లభిస్తాయి. వీటిలో కూడా స్థానికులు పోటీపడే అవకాశం ఉంటుంది. అయితే.. ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు ఏదైనా జిల్లాలో చదివితేనే 'లోకల్ క్యాండిడేట్' హోదా వస్తుంది. ఈ నిబంధన ప్రకారం ఎంపికలు జరుగుతాయి. వైద్య విద్యలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించనున్నారు.

## సిబిఐకి అప్పగించి మంచి పని చేసారు

సికింద్రాబాద్..

కాలేశ్వరం ప్రాజెక్టు పై విచారణను సిబిఐ కు అప్పగించడం పై మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు.కాలేశ్వరం విచారణ కేసును సిబిఐకి అప్పగించి మంచి పని చేశారన్నారు పిసి ఘోష్ కమిషన్ ఒక తప్పుల తడక అని,కాంగ్రెస్ వాళ్లకు విచారణ చేతకాదని తేలిందన్నారు.కాలేశ్వరం అంశాన్ని సీబీఐ విచారించి అవినీతిని వెలికి తీస్తుందన్న పూర్తి విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

================================

# మహా నేత వైఎస్ఆర్ కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..

ఎల్బీనగర్, సెప్టెంబర్ 02 ( భారత శక్తి):

మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కేపురం డివిజన్ పరిధిలోని చిత్రా లేవుట్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు,దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆ మహానీయుని కాంస్య విగ్రహాన్నికి గజమాల వేసి ఘన నివాళు ర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ నబీ సాబ్, శ్యాంసుందర్ గౌడ్, రమేష్ బాబు, ప్రేమ్ నాయక్, సత్యనారాయణ సమ్మి, రాజు, సురేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


# పన్యాల .జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బూత్ కమిటీల సమావేశాలు..

**- మల్ రెడ్డి రాంరెడ్డి ఆదేశాలమేరకు కార్యక్రమం..**

**- సమావేశాలకు హాజరైన నాయకులు..**

హైదరాబాద్ (భారత శక్తి)సెప్టెంబర్ 2:

జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో రహమత్‌నగర్ డివిజన్ ఇంచార్జ్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఆదేశాలనుసారం బూత్



స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్వహించిన బూత్ కమిటీల సమావేశాలు ఘనంగా జరిగాయి.

ఈ సమావేశాలకు స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, గణేష్ నాయక్, కారుకొండ శివ, అస్లాం తదితరులు హాజరయ్యారు.

# కలెక్టరేట్ ప్రాంగణంలో వినాయక నిమజ్జన పూజా నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 02 (భారత శక్తి ) :కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం వినాయక నిమజ్జన పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో



ప్రజల జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం నెలకొని, సమాజం అభివృద్ధి చెందాలని అన్నారు. విగ్రహదాత, లడ్డూ వేలంలో గెలుచుకున్న వారికి కలెక్టర్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందికి గణపతి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

పూజా కార్యక్రమం అనంతరం ఉద్యోగులు, సిబ్బంది వినాయకుని శోభాయాత్రను నిర్వహించారు. భక్తిగీతాలకు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లి, వినాయక్ సాగర్ (బంగల్ పేట్) చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు.

# విద్యాపరంగా నాణ్యత పెంచడానికి నేను ఏంచేయాలి.

## -పెండ్లిమర్రు డిగ్రీ కళాశాల విద్యార్థుల సూచనలు కోరిన మంత్రి

## -పెండ్లిమర్రు ఆదర్శ డిగ్రీ కళాశాలను ప్రారంభించిన మంత్రి లోకేష్



కమలాపురం, సెప్టెంబర్ 2(భారత శక్తి): కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఏ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సబిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ కిచెన్

**-స్మార్ట్ కిచెన్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి లోకేష్**

**-పనితీరును పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని వెల్లడి**

**-ఈసారి విద్యార్థులతోపాటు తనకు కూడా పరీక్షేనన్న మంత్రి లోకేష్**

**-విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి నాణ్యమైన విద్య అందించాలని సూచన**





కమలాపురం, సెప్టెంబర్ 2(భారత శక్తి ): దేశంలోనే తొలిసారిగా కమలాపురం నియోజకవర్గం సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను మంత్రి లోకేష్ వర్చువల్ గా ప్రారంభించారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగిస్తారు. ఆర్ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి,రుచితో కూడిన భోజనాన్ని నిర్ణీత సమయానికి తాము అందించగలమని సిబ్బంది తెలిపారు. డిసెంబర్ కల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని స్మార్ట్ కిచెన్లను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడ సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. సికె దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరునుబట్టి దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని మంత్రి తెలిపారు.

:: విద్యార్థులతో మంత్రి లోకేష్ భేటీ ::

ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థినుల తరగతి గదిని పరిశీలించిన లోకేష్, వారితో భేటీ అయ్యారు. గత ఏడాది కాలంగా తాము చేపట్టిన సంస్కరణలు ఎలా ఉన్నాయని విద్యార్థులను వాకబు చేసి, వారి నుంచి సలహాలు స్వీకరించారు. విద్యార్థినులు మాట్లాడుతూ... సెమిస్టర్ వైజ్ టెక్ట్స్ బుక్స్ విధానం అమలుచేయడం వల్ల తమకు మోతబరువు తగ్గిందని తెలిపారు. క్లాస్ లీడర్ జాస్మిన్ మాట్లాడుతూ... సన్నబియ్యం ఇస్తుండటం వల్ల మధ్యాహ్న భోజనం గతంకంటే ఇప్పుడు రుచిగా బాగుంటుందని చెప్పింది. తమ స్కూలులో కంప్యూటర్ ల్యాబ్స్, కొత్త బెంచిలు ఏర్పాటుచేయాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని కోరగా, సాధ్యమైనంత త్వరగా వాటిని కల్పిస్తామని మంత్రి తెలిపారు. లోకేష్ ముఖచిత్రంతో తాను వేసిన డ్రాయింగ్ ను ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మంత్రికి బహుకరించింది. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న యూనిఫామ్స్, బ్యాగ్స్ నాణ్యతపై మంత్రి లోకేష్ ఆరా తీశారు. గతంకంటే ఇప్పుడు బాగున్నాయని, బ్యాగుల సైజ్ కొంచెం పెంచాలని విద్యార్థినులు సూచించారు. ఇంటర్నల్ ఎసెస్ మెంట్ కోసం కొత్తగా ఇస్తున్న బుక్ లెట్స్ బాగున్నాయని తెలిపారు. సోషల్ స్టడీస్ లో నాలుగు బుక్స్ ఉన్నాయని, వాటిని రెండింటికీ కుదించాలని కోరారు. ఇంగ్లీషు టెక్ట్స్ బుక్, సప్లిమెంట్ కలిపి ఒకే బుక్ గా ఇస్తే బాగుంటుందని చెప్పారు. తమకు ఆర్ఓ తాగునీటిని అందించాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే ఆదేశాలు జారీచేశారు. డిసెంబర్ కన్నా సిలబస్ పూర్తవుతుంది, మీరంతా కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి, ఈసారి మీకు మాత్రమే కాదు, నాకు కూడా పరీక్షేనని అన్నారు.

:: విద్యార్థి గంగిరెడ్డికి లోకేష్ అభినందన ::

సికె దిన్నె స్కూలు తరగతి గదులను సందర్శించినపుడు గంగిరెడ్డి గణేష్ రెడ్డి అనే పదోతరగతి విద్యార్థికి చెందిన నోట్ బుక్ ను చూసిన లోకేష్ చేతిరాత చాలా బాగుందంటూ పృత్యేకంగా అభినందించారు. ఆ తర్వాత స్కూలు ప్రధానోపాధ్యాయుని శోభారాణితో మంత్రి లోకేష్ సమావేశమై విద్యాప్రమాణాల మెరుగుదలకు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎసెస్ మెంట్ బుక్స్ వల్ల విద్యార్థులు రివిజన్ చేసుకోవడానికి బాగుంది, అయితే ఆ పుస్తకాలన్నీ టీచర్లు ఇంటికి తీసుకెళ్లి దిద్దడం కష్టంగా ఉందని అంటూ సైజు తగ్గించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదికాలంగా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చాం, పారదర్శకమైన విధానాలను అమలు చేస్తున్నాం, ఒక్క పిటిఎం తప్ప మరేఇతర విద్యేతర భారాన్ని టీచర్లపై మోపడంలేదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి వారికి మెరుగైన విద్యనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి సబిత, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఎమ్మెల్యేలు పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డివారి మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో దివ్యకుమార్ వేమూరికి పీహెచ్ డి..

సంగారెడ్డి, ( భారత శక్తి ప్రతినిధి)సెప్టెంబర్ 2

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దివ్య కుమార్ వేమూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. యాంటీవైరల్ డ్రగ్స్ లో మలినాలను గుర్తించడం, అంచనా వేయడం కోసం లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం



ధృవీకరించిన లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఎల్సీ-ఎంఎస్ విశ్లేషణ ద్వారా గుర్తించిన మలినాలతో పర్యావరణ ఒత్తిడి కారకాల వల్ల కలిగే క్షీణతను గుర్తించడానికి రూపొందించినట్టు తెలిపారు. ఔషధ పరిశ్రమలో ఔషధ నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో ఈ పని విలువైన సహకారాన్ని అందిస్తుందన్నారు.డాక్టర్ దివ్యకుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాస్తవ ఆరోపణలు మోపడం కాంగ్రెస్ కుట్ర..

వేములవాడ, సెప్టెంబర్ 02 (భారత శక్తి) : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అవాస్తవ ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం వేములవాడ పట్టణం, మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.తెలంగాణ చౌక్ వద్ద పార్టీ నేతలు నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి నేతృత్వంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ,కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిలిచి మూడున్నరేళ్లలో 40 లక్షల



ఎకరాలకు సాగునీరు అందించింది అని తెలిపారు .అలాంటి ప్రాజెక్టుపై అవాస్తవ ఆరోపణలు మోపడం కాంగ్రెస్ కుట్ర అని అన్నారు. ప్రాజెక్టులో నిర్మించిన బ్యారేజీలు, రిజర్వాయర్లు, పంపు హౌస్‌లు, కెనాళ్లు, టన్నెల్స్ తదితర మౌలిక సదుపాయాలను గుర్తుచేశారు. హైదరాబాద్‌కే కాళేశ్వరం ద్వారా నీళ్లు అందుతున్నాయి,కాంగ్రెస్, బీజేపీలు కలిసి ప్రాజెక్టును సీబీఐ దర్యాప్తు పేరుతో శాశ్వతంగా మూసివేయాలని ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది తెలంగాణ జలహక్కులపై దాడి

అని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి గతంలో సీబీఐపై చేసిన విమర్శలను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆయన వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కుట్రలు కేసీఆర్‌పై కాకుండా తెలంగాణ భవిష్యత్తుపై దాడులు, అవసరమైతే బీఆర్ఎస్ మళ్లీ త్యాగాలకు సిద్ధమే అని విజయ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజు, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్, శ్రీకాంత్ గౌడ్, ప్రసాద్ రావు, కోండ కనకయ్య, సయ్యద్ ఉమర్, వెంకట్ రెడ్డి, ఆంజత్ పాషా, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, సతీష్ రెడ్డి,ఆనిల్ కుమార్, సందీప్, ఆసద్, రాకేష్, రఫిక్, వకిల్, చిన్న శ్రీనివాస్, షాహిద్, పులి రవి గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్..

సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 2

విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి



బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్, సంగన్న, రాజు, పాండు, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ మార్గ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం..

హనుమకొండ ప్రతినిధి,(భారత శక్తి)సెప్టెంబర్2:

ప్రణయ్ మార్గ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం. భక్తులందరి సహకారంతో విజయవంతంగా పూర్తయింది. స్వామి వారి ఆశీస్సులతో భక్తులు, దాతలు, సేవకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ పుణ్యకార్యాన్ని మహోత్సవంగా మార్చారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జి.డబ్ల్యూ.ఎం.సి 60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ , మౌనిక ట్రావెల్స్ ప్రో యుగేందర్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి అతిథిని స్వాగతించి, గౌరవప్రదంగా కండువాతో సత్కరించారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఇంత గొప్పగా విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు, దాతలు, సేవకులకు అభినవ్ భాస్కర్ , యుగేందర్ , ఉత్సవ కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

## పొంగులేటీ కార్యాలయం లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి..

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి)సెప్టెంబర్ 2: దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ



శ్రేణులు, నాయకులు కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది మల్లారెడ్డి, దొడ్డ నాగేష్, కొప్పెర ఉపేందర్, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, వంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, దేవరపల్లి అనంత రెడ్డి, ఏనిగల్ల నాగేశ్వరావు, మొగిలిచర్ల సైదులు, చల్లరామక్రిష్ణరెడ్డి, తోట ప్రసాద్, కరాటేరాము, తాళ్లూరి రాము, చింతమల్ల గురుమూర్తి, ఏఎంసి డైరక్టర్ భద్రకాళీ, ఓ బి సి ఉపాధ్యక్షులు హారికా నాయుడు, అన్నపూర్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు విప్లవకుమార్, జంగిపల్లి ప్రసాద్, నగేశ్ నాయుడు , భాష తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్ర రహదారులను సందర్శించిన భైంసా సబ్ కలెక్టర్..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 02 (భారత శక్తి ) :భైంసా సబ్ కలెక్టర్




అజ్మేర సంకేత్ కుమార్,భైంసా విద్యుత్ శాఖ అధికారులు, భైంసా మున్సిపల్ అధికారులు, భైంసాలో గురువారం జరిగే గణపతి శోభాయాత్ర రహదారులు, గడ్డెన్న వాగు సందర్శించారు.పాత్‌హోల్స్‌కు సంబంధించిన పనులు, డ్రెయిన్‌లను మూయడం మరియు శుభ్రపరచడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, డే లైట్స్, విద్యుత్ వైర్ల నుండి భద్రత, విజువల్ కవర్స్ వినియోగం, ఊరేగింపు మార్గంలో శుభ్రత మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెలిసిటీ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నిమజ్జన శోభాయాత్ర..

హనుమకొండ ప్రతినిధి,(భారత శక్తి)సెప్టెంబర్2:

హన్మకొండ మున్సిపాలిటీ పరిధిలోని 56 డివిజన్ గోపాలపూర్ లో వెల్ సిటీ జూనియర్ కాలేజీలో గణపతి



నవరాత్రి ఉత్సవంలు చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐదు రోజులు పూజలు నిర్వహించుకుని 6 వ రోజు నిమజ్జనికి వెల్ సిటీ జూనియర్ కాలేజీ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు భజనలతో వినాయక శోభాయాత్ర నిర్వహిస్తూ నిమజ్జనం చేశారు. అనంతరం సెక్రటరీ కరస్పాండెంట్ పొన్నం రాజు మీడియాతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూరం కరుణాకర్ రెడ్డి, భూక్య చందూలాల్, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ చిన్నాల రవీందర్,వైస్ ప్రిన్సిపాల్ వినోద్, ఉపాధ్యాయులు బోధనఇతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 2: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో



అమలు చేయని అత్యధిక జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం యావత్ తెలంగాణ ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసిందని కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల బీసీ నాయకులు మంగళవారం ఆ పార్టీ బీసీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రం శెట్టి సుబ్బారావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి తో దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమే లక్ష్యంగా అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు బీసీల పక్షపాతిగా పని చేసిందన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి యావత్ తెలంగాణ బీసీలు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, బిపి నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, కందుల పాపారావు, సాధం కొండలు, పల్లిపాటి తిరుపతిరావు, తోట చలపతి పాల్గొన్నారు.

## సీఎం జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 02 (భారతశక్తి):

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు మంగళవారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ముఖ్యమంత్రి బెండలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని, పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలంపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గ్రామాన్ని సందర్శించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తిగా చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలలోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి బస్సుకు ఒక




ఇన్‌ఛార్జ్‌ను నియమించి లబ్ధిదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశమున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సభకు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తరువాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా , విజయవంతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## విఘ్నాలు తొలగిపోవాలి.. గణేశా.!



మణుగూరు,సెప్టెంబర్ 02 (భారతశక్తి): పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లలో గల మంగలగట్ట ఏరియాలో శ్రీ విశ్వముఖ విజయ విఘ్నేశ్వర స్వామి వారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండపంలో కొలువైన గణనాథుడు అర్చకుల చేత నిత్యా పూజలందు కుంటున్నాడు. సోమవారం రాత్రి అర్చకులు చేత విఘ్నాధిపతికి నిత్యా పూజలో భాగంగా నామా రంగారావు, మాధవి దంపతులు, కనుకు రమేష్, సంధ్యా దంపతులు పీటలమీద కూర్చొని పంచామృతాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. లంబోధరుడు ఇష్టమైన ఉండ్రాళ్ళు, పాయసం, పులిహోర, సెనగలు వంటి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం తిలకించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ.. వినాయకుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది వినాయక చవితిని వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరంగా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గణనాధుని కృప ఎల్లవేళలా కమిటీ సభ్యులపై, ప్రజలందరిపై ఉండాలని తమకు సేవ చేసుకునే భాగ్యం కలగాలని ఏకదంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ నెల 4న మండపంలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తులందరూ విచ్చేసి అన్నప్రసాదం స్వీకరించాలని ఉత్సవ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు..

మణుగూరు,సెప్టెంబర్ 02 (భారతశక్తి): దివంగత నేత మహోన్నతమైన వ్యక్తిత్వం గల పేదల గుండె చప్పుడు మాజీ



ముఖ్యమంత్రి యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురిజాల గోపి అధ్యక్షతన రేణుక అక్షర మహిళ మండలి ఆధ్వర్యంలో రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ మాట్లాడుతూ వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో గుర్తుండిపోతాయని, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, రెడ్డీబోయిన రేణుక, కన్నారపు వసంత, దేరంగుల సుజాత, సౌజన్య, నాంపల్లి రమ, కన్నారపు శైలజ, బడిశా పార్వతి, సీనియర్ నాయకులు ఎండీ నూరిదిన్, పింగళి మాధవ రెడ్డి, చారి, తదితరులు పాల్గొన్నారు.

## చోరికి గురైన 65 సెల్ ఫోన్లను తిరిగి అప్పగించిన నిర్మల్ పోలీసులు..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 02 (భారత శక్తి) :నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 65 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు మంగళవారం అందజేశారు.

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 65 మొబైల్ ఫోన్లు (ఏడు లక్షల ఎనభై వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## వరదలకు గురైన బాధితులకు నిత్యవసర సరుకులను అందించిన జిల్లా కలెక్టర్..

కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 02: మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరదలకు గురైన కామారెడ్డి పట్టణంలోని బాధితులకు నిత్యవసర సరుకులను అందించారు.

అదేవిధంగా రాజంపేట మండలంతో పాటు వరద ప్రభావానికి గురైన రాజంపేట బాధితులకు నిత్యవసర



సరుకులు అందించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వర్షం కురిసిన అధిక వర్షాల వలన సంభవించిన వరద ప్రభావానికి గురైన కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా ఇప్పటికే తాత్కాలిక నష్టపరిహారం అందించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దుప్పట్లు, చెద్దర్లు, చీరలు, బియ్యం, పప్పులు తదితర నిత్యవసర సరకులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాహా సిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని ప్రొఫెసర్ కోదండరామ్ కి అందజేసిన ముష్కం..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 02 (భారత శక్తి): ముధోల్ నియోజకవర్గ ఉద్యమకారుల చరిత్ర



పుస్తకాన్ని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కి అందజేసిన తెలంగాణ ఉద్యమకారులు ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల రామచందర్, భరత్, వినయ్, శ్రీనివాస్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గ ఉద్యమ నాయకులు వారి వారి నియోజకవర్గాల్లో జరిగిన ఉద్యమ తీరులను పుస్తక రూపంగా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పుస్తక రచయితలు పుండలిక్ రావు,సోమ జనార్దన్ రెడ్డి లను అభినందనలు తెలిపారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో, పలు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తా రోకో..

కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 02: మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గంపగోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో, కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా, రాస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా



పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇది కేసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది.సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే,నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు. తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి, లేదంటేముమ్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని, బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు. ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎటుచూసినా అమరావతి ఆకర్షణీయంగా ఉండాలి: సీఆర్డీఏకి చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, (భారత శక్తి )సెప్టెంబరు 02 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాజధానిలో చేపట్టాల్సిన ప్రధాన ప్రాజెక్టులను సకాలంలో, పూర్తిచేయడమే లక్ష్యంగా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని (స్పెషల్ పర్పస్ వెహికల్ ఎస్పీవీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు. మొత్తం 7 కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించి, అంగీకారం తెలిపారు. రాజధాని అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను కార్యాచరణలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను ఆదేశించారు. ఎటుచూసినా అమరావతి నగరం ఆకర్షణీయంగా కనిపించాలని దిశానిర్దేశం చేశారు.

**ఎస్పీవీ పరిధిలోకి కీలక ప్రాజెక్టులు**

రాజధాని అమరావతికి తలమానికంగా నిలవనున్న అనేక కీలక ప్రాజెక్టుల బాధ్యతను ఇకపై ఈ ఎస్పీవీ పర్యవేక్షించనుంది. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం, ఐకానిక్ వంతెన, ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కృష్ణా నది రివర్ ఫ్రంట్, రోప్ వే వంటి భారీ నిర్మాణాల ప్రణాళిక, నిధుల సమీకరణ, అమలు, నిర్వహణ బాధ్యతలను ఈ ప్రత్యేక సంస్థే చూసుకుంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని, అత్యంత ప్రాధాన్యత కలిగిన 'బయో డిజైన్ ప్రాజెక్టు'ను కూడా ఎస్పీవీ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ తరహాలోనే ఒక 'హెల్త్ సిటీ'ని కూడా అభివృద్ధి చేయనున్నామని, అందులో భాగంగానే ఈ బయో డిజైన్ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుందని ఆయన వెల్లడించారు. ప్రజారోగ్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చే ఈ ప్రాజెక్టులో భాగస్వాములయ్యేందుకు అమెరికా, సింగపూర్ సహా ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేశాయని సీఎం తెలిపారు.

**మౌలిక వసతుల కల్పనకు గ్రీన్ సిగ్నల్**

అమరావతిలో పరిపాలన భవనాల సముదాయం (గవర్నమెంట్ కాంప్లెక్స్) నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించిన టెండర్లకు కూడా సీఆర్డీఏ అథార్టీ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా మొత్తం 53.68 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రహదారులతో పాటు ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. కేవలం నిర్మాణం మాత్రమే కాకుండా, ఏడేళ్ల పాటు ఆ రహదారుల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చూసుకునేలా నిబంధనలు చేర్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**ప్రతి నిర్మాణం ఒక అద్భుతంలా ఉండాలి**

రాజధాని ప్రాంతంలో చేపట్టే ప్రతి నిర్మాణం ప్రజలను ఆకట్టుకునేలా, ఒక అద్భుతంలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ మార్గదర్శకాలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథారిటీ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిజైన్ల ఆమోదం విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నగరం మొత్తం ఒక ప్రత్యేక ఆకర్షణతో కనిపించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మరోవైపు, సీఆర్డీఏ పరిధిలో కార్యకలాపాలు పెరిగిన నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్ లేదా ఆన్‌డ్యూటీ పద్ధతిలో నియమించుకునేందుకు సీఎం అనుమతినిచ్చారు. రాజధానిలో ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి కొన్ని ప్రముఖ హోటల్ సంస్థలు ముందుకొచ్చాయని అధికారులు తెలపగా, వాటికి భూములు కేటాయించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే నిర్మాణాలు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండాలని స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ అవసరాల నిమిత్తం ఏమైనా భూసేకరణ చేయాల్సి వస్తే, రైతులతో స్నేహపూర్వకంగా చర్చించి, వారికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రక్రియ పూర్తిచేయాలని సీఎం తేల్చిచెప్పారు. కృష్ణా నదిపై నిర్మించ తలపెట్టిన ఐకానిక్ వంతెన డిజైన్లపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నదిలోని లంక భూములను (ద్వీపాలను) అభివృద్ధి చేసి, పర్యాటకులను ఆకర్షించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్... భగ్గుమన్న 'జాగృతి'

**హైదరాబాద్, (భారత శక్తి )సెప్టెంబరు 02 :** బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క.. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. కవిత ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు. మరోవైపు, ఈ తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత తన సన్నిహితులతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం నేపథ్యంలో, తన ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ అంశాలపై స్పష్టత ఇచ్చేందుకు ఆమె మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆఫ్ఘనిస్థాన్ లో భారీ భూకంపం... 1,411కు పెరిగిన మృతుల సంఖ్య

- **3,100 మందికి పైగా గాయాలు, 5400 ఇళ్లు నేలమట్టం**
- **శిథిలాల కింద చిక్కుకున్న వేలాది మంది ప్రజలు**
- **సహాయక చర్యలకు ఆటంకంగా క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు**

**ఆఫ్ఘనిస్థాన్, సెప్టెంబరు 02 :** ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రకృతి సృష్టించిన ప్రళయానికి భారీ సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సెప్టెంబర్ 1న సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా ఇప్పటివరకు కనీసం 1,411 మంది మరణించారని, మరో 3,100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకృతి విపత్తు ఆఫ్ఘనిస్థాన్‌ను తీవ్ర విషాదంలోకి నెట్టింది. రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ధాటికి 5,400 కంటే ఎక్కువ ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ముజాహిద్ తన 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. దీంతో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ముఖ్యంగా మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు ఎక్కువగా ఉండటంతో అవి భూ ప్రకంపనలకు తట్టుకోలేక పేకమేడల్లా కూలిపోయాయి. గ్రామాలకు గ్రామాలే నేలమట్టం కావడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. చాలామంది నిద్రలోనే ప్రాణాలు కోల్పోవడం పెను విషాదానికి కారణమైంది. ప్రస్తుతం మారుమూల పర్వత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు, సరైన దారులు లేకపోవడం వల్ల సహాయక బృందాలు ఘటనా స్థలాలకు చేరుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి అధికారి ఇంద్రికా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతున్న ఆఫ్ఘనిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం ఆదుకోవాలని ఇంద్రికా విజ్ఞప్తి చేశారు. మరోవైపు, 2021లో అధికారం చేపట్టిన తర్వాత తాలిబన్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న మూడో అతిపెద్ద భూకంపం ఇది. అంతర్జాతీయ సహాయం కోసం తాలిబన్లు పిలుపునిచ్చినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇతర సంక్షోభాలు, మహిళల హక్కులపై వారు విధిస్తున్న ఆంక్షల కారణంగా ఆఫ్ఘనిస్తాన్‌కు అందే విదేశీ సాయం గణనీయంగా తగ్గిపోయింది.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం

**హైదరాబాద్, (భారత శక్తి )సెప్టెంబరు 02 :** రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. ''భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ



ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలి''అని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# అమెరికాకు లొంగే ప్రసక్తే లేదు
## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టీకరణ

- **డెడ్‌లైన్లతో ఒప్పందాలు కుదరవన్న పీయూష్ గోయల్**
- **ఇరు దేశాలకు ప్రయోజనం ఉంటేనే ఒప్పందాలు అన్న కేంద్ర మంత్రి**
- **యూరోపియన్ యూనియన్‌తో చర్చలు చివరి దశలో ఉన్నాయని వెల్లడి**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 02 : అమెరికాతో వాణిజ్య ఒప్పందాల విషయంలో ఎలాంటి గడువులకు కట్టుబడి ఉండబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఇరుదేశాలకు సమానంగా ప్రయోజనం చేకూరే ఒప్పందాలకు మాత్రమే తాము సిద్ధంగా ఉంటామని ఆయన తేల్చిచెప్పారు. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య



చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో పరిశ్రమ వర్గాలతో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు ఈ ఏడాది మార్చిలో ప్రారంభమై ఇప్పటివరకు ఐదు విడతలుగా జరిగాయి. అయితే, కీలక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆరో విడత చర్చలు వాయిదా పడ్డాయి. ఈ ప్రతిష్టంభనకు ప్రధాన కారణం వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలన్న అమెరికా డిమాండే. ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనతో భారత్ మొదటి నుంచి దీనిని వ్యతిరేకిస్తోంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం కావడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ రష్యానే భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా కొనసాగుతోంది. ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై సుంకాలను గణనీయంగా పెంచారు. ఇదిలా ఉండగా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి సాధించామని పీయూష్ గోయల్ వెల్లడించారు.

# చనిపోయిన నా తల్లిని అవమానించారు..
## అభ్యంతరకర వ్యాఖ్యలపై మోదీ ఆవేదన

(మొదటిపేజీ తరువాయి)

ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది. మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధపడ్డారని నాకు తెలుసు" అని అన్నారు. తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో రైతులకు తీపి కబురు..

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబరు 02:** తెలంగాణలో యూరియా లభ్యతపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. నిన్నటికి 9 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని, ఈరోజు రాత్రికి మరో 5 వేల టన్నుల యూరియా వస్తోందని ప్రభుత్వం తెలిపింది. రానున్న వారం రోజుల్లో రాష్ట్రానికి 27,470 టన్నుల యూరియా చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు. రైతులెవ్వరూ ఇబ్బంది పడకుండా యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, వరదల కారణంగా పంట నష్టంపై 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైంది: ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్, (భారత శక్తి )సెప్టెంబరు 02 :** ఎమ్మెల్సీ కవిత విషయంలో కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కవిత చర్యల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని కేసీఆర్ గుర్తించారని చెప్పారు. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించకూడదనే సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తప్పు చేస్తే కుటుంబసభ్యులనైనా సహించనని కేసీఆర్ గతంలోనే చెప్పారని, కన్న బిడ్డకంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని తెలిపారు. పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని ఎమ్మెల్యే వివేకానంద వ్యాఖ్యానించారు.

- **పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నట్లు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 60లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ''పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవు. కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత



నడుచుకుంటున్నారు. ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు''అని అన్నారు.

# అందుబాటులోకి.. హైడ్రా టోల్ ఫ్రీ నంబరు 1070

హైదరాబాద్, (భారత శక్తి )సెప్టెంబరు 02: హైడ్రాకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్‌ఫ్రీ నంబరు 1070 అందుబాటులోకి వచ్చింది. 1070 నంబరుకు ఫోను చేసి ఫిర్యాదులు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ ద్వారా సమాచారాన్ని అందించవచ్చునని




తెలిపారు. మరీ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు.. చెట్లు పడిపోయినా, వరద ముంచెత్తినా, అగ్ని ప్రమాదాలు జరిగినా ఇలా ప్రమాదకరమైన పరిస్థితులున్నప్పుడు హైడ్రాకు సంబంధించిన సేవలన్నిటికోసం టోల్ ఫ్రీ నంబరు 1070ద్వారా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

**అందుబాటులో సెల్ నంబర్లు కూడా...**

ఓఆర్ఆర్ పరిధిలో ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు 8712406899 నంబరుకు సమాచారం ఇవ్వడంతో పాటు.. వాట్సాప్ ద్వారా ఫిర్యాదుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపించవచ్చునని హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు. దీనికి తోడు.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, భారీ వర్షాలు పడి కాలనీలు, రహదారులు నీట మునిగినా, అగ్ని ప్రమాదం జరిగినా వెంటనే 8712406901, 9000113667 ఈ రెండు నంబర్లకు ఫోను చేయాలని హైడ్రా కోరింది. 1070 టోల్ ఫ్రీ నంబరుతో పాటు.. పైన పేర్కొన్న మూడు సెల్ నంబర్లను ప్రజలు వినియోగించుకోవాలని హైడ్రా కమిషనర్ సూచించారు.

## విమాన ఇంధనంలో కల్తీ.. ప్రయాణికుల ప్రాణాలు గాల్లోనే: జస్టిస్ నగేష్ బీమపాక



హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబరు 02 : విమాన ఇంధన కల్తీపై తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ బీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. ''విమాన ఇంధనాన్ని కూడా కల్తీ చేస్తున్నారు. గాల్లో ఉండగా కల్తీ ఇంధనం వల్ల సమస్య తలెత్తితో బాధ్యులెవరు? ప్రయాణికుల ప్రాణాలు గాల్లోనే కలుస్తాయి'' అని విమాన ఇంధన సరఫరా గుత్తేదారు గురునాథం పిటిషన్ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి ఇంధనం సరఫరా చేస్తున్న గురునాథం కంపెనీ ట్యాంకర్లలో కల్తీ జరిగిందని ఐవోసీఎల్ చర్యలు తీసుకుంది. అతని కాంట్రాక్ట్ రద్దు చేసి.. డిపాజిట్‌ను జప్తు చేసింది. ఐవోసీఎల్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ గుత్తేదారు గురునాథం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



## ద్యోగ సంఘాల జేఏసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు.. ఛలో హైదరాబాద్ వాయిదా

హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబరు 02 :సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

## తప్పుడు మద్యం పాలసీ జీఓ నెం. 87 రద్దు చేయండి..

* **బీసీ 130 కూలలకు న్యాయం చేయాలి..**
* **కులాల వారిగా వృత్తులు మొదటి రాజ్యాంగ సవరణ 1951 తొలగించబడింది..**
* **ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మద్యం టెండర్లలో నాన్ రిఫండ్ అమౌంట్ తగ్గించాలి..**
* **ఎక్సైజ్ శాఖ మంత్రితో చెన్నోజు శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులు..**



హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబరు 02 : ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని తెలంగాణ సెక్రటేరియట్ లో సోమవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి రెండు ప్రతిపాదనలతో రిప్రజెంటేషన్ ఇచ్చారు.

1). రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా గత పాలకులు రూపొందించిన మద్యం టెండర్ల పాలసీ జీఓ. నెం. 87, 2021 పునః సమీక్షించి బీసీ రిజర్వేషన్లు 29శాతం ఏ.బి.సి.డి.ఈ. గ్రూపుల అన్ని కులాలకు న్యాయం చేయాలి..

2). ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మద్యం టెండర్లలో నాన్ రిఫాండబుల్ అమౌంట్ తగ్గించాలి..

రాజ్యాంగ బద్ధంగా రావలసిన హక్కుల గురించి తెలియజేస్తూ తమ రెప్రజెంటేషన్ లో పేర్కొన్నారు.. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968 17 (1) (వి) అనుసరించి 2600కు పైగా ఏ4 లిక్కర్ షాప్ టెండర్లలో ఎస్సి 10శాతం, ఎస్టీ 5 శాతం, బీసీ గౌడలకు 15శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ నెంబర్ : 87, 2021.. రూపొందించి గత నాలుగు సంవత్సరాల నుండి తప్పుడు మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ అన్ని ఉప కులాలకు మద్యం దుకాణాల టెండర్ల రిజర్వేషన్ కల్పిస్తూ.. బీసీ 130కులాలకు పైగా ఉంటే, గౌడలకు మాత్రమే వృత్తి ధర్మం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించి బిసి కులాల మధ్య తారతమ్యాలు, ఆర్థిక అంతరాలు ఉత్పన్నం చేశారు. కులాల వారిగా మాత్రమే వృత్తులు చేపట్టాలనేది మొదటి రాజ్యాంగ సవరణ 1951 ద్వారా తొలగించబడింది అనే అంశాన్ని ఉల్లంఘించారు. ఆర్టికల్ 16(4) సామాజికంగా, ఆర్థిక వెనుకబాటుతనంతో కూనరిల్లుతున్న 129 బిసి కులాలకు లిక్కర్ టెండర్లు ప్రాతినిధ్యం కల్పించకపోవడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను గత పాలకులు ఉల్లంఘించి, రాజ్యాంగ లక్ష్యాన్ని నీరు కార్చారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు కేవలం విద్యా, ఉద్యోగాలకు మాత్రమే సంబంధించినది కాదని.. ప్రభుత్వం నిర్వహించే వాణిజ్య, ఆర్థిక సంబంధమైన మద్యం టెండర్లకు కూడా వర్తిస్తుందని, ఎప్పుడు లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయడం అభినందనీయం. కానీ బీసీ 130 కులాలకు పైగా రిజర్వేషన్లు కల్పించకుండా ఒకే ఒక్క గౌడలకు మాత్రమే 15శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా మద్యం పాలసీని రూపొందించడం బాధాకరం. అందుకే గత పాలకులు రూపొందించిన తప్పుడు మద్యం పాలసీ జీఓ 87 రద్దు చేసి, బిసి కులాలకు విద్యా ఉద్యోగాలలో అమలు అవుతున్నట్లు ఏ.బి.సి.డి.ఇ. గ్రూపుల వారీగా ఏ7శాతం, బి 10శాతం, సి1శాతం, డి 7శాతం, ఈ14 శాతం అన్ని కులాలకు నవంబర్ మాసంలో రాబోయే నూతన మద్యం టెండర్లకు ప్రాతినిధ్యం కల్పించాలి అని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మద్యం టెండర్ల నాన్ రిఫండబుల్ అమౌంట్ తగ్గించాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 29(2) ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేయడానికి, రాష్ట్రానికి ఈ క్లాజ్ ద్వారా అధికారం ఇవ్వబడింది. కాబట్టి మద్యం టెండర్లలో నాన్ రిఫాండబుల్ అమౌంట్ తగ్గిస్తే ఆర్థిక సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతుంది. కాబట్టి పై రెండు ప్రతిపాదికలను అనుకూలంగా పరిగణించి అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఈ విషయంలో మీ మద్దతు ఎంతో ప్రశంసనీయం, వెనుకబడిన వర్గాల ఆర్థిక పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని మంత్రిని అభ్యర్థించారు. సానుకూలంగా సమస్యను విన్న మంత్రి కలుగజేసుకొని నా చేతిలో పవర్ లేదు.. నేను చేయలేను.. నేరుగా ముఖ్యమంత్రిని కలవండని సూచించారని, మంత్రి నాకు పవర్ లేదు అని చెప్పడం బాధ కలిగించిందని, ప్రజా పాలనలో మంత్రులకు పవర్ లేకపోవడం బాధాకరమని, నిర్వహించే శాఖలో నిర్ణయ అధికారం లేని మంత్రులు ఈ తెలంగాణ సమాజానికి అవసరం లేదని, పవర్ లేని మంత్రులు రిజైన్ చేయాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి గత తప్పుడు పాలసీ రద్దుచేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్, బీసీ కులాలకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తామని, న్యాయం జరగకపోతే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి.వెంకటేశ్వర్లు, యోగేష్ యాదవ్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్ట పెంజర రమేష్, జాతీయ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వలిజాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేశ నిమజ్జనం భక్తితో కూడిన జ్ఞాపకంగా ఉండాలి..

- **కుల మతాలకు అతీతంగా వేడుక జరుపుకోవాలి..**
- **ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి..**
- **పోలీసులు, ప్రభుత్వ అధికారుల బాధ్యత ఎంతుందో ప్రజల బాధ్యత అంతే ఉండాలి..**
- **భక్తి సంబరాన్ని ఇవ్వాలి తప్ప, సమస్యలను కొని తేకూడదు..**
- **గణేశ నిమజ్జన ప్రక్రియ మొదలైన దృష్ట్యా 'ఫోరం ఫేర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న ప్రత్యేక కథనం..**

( స్పెషల్ కరస్పాండెంట్ )

హైదరాబాద్, సెప్టెంబర్ 02 ( భారతశక్తి ) : ప్రతి గణేశ నిమజ్జనం పర్వదినాన ప్రభుత్వం కొన్ని విధానాలు, నియమాలు, మార్గదర్శకాలు విడుదల చేస్తుంది.. వాటిలో ప్రధాన అంశాలు చూస్తే :

**పర్యావరణ హితం :**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీ, అమ్మకాలను నిషేధించడం. మట్టి, సహజ పదార్థాలతో తయారు చేసిన గణపతులను మాత్రమే ప్రతిష్టించాలని ప్రోత్సహించడం. రసాయన రంగులు, హానికర పదార్థాలను వాడకుండా నియంత్రణ.

**ప్రత్యేక నిమజ్జన కేంద్రాలు :**

ప్రధాన చెరువులు, సరస్సుల వద్ద ప్రత్యేకంగా కేటాయించిన పాయింట్లు. తాత్కాలిక కృత్రిమ ట్యాంకులు అంటే ఇనుప కంటైనర్లు, పెద్ద పూల్స్ ఏర్పాటు. చిన్న విగ్రహాల కోసం కాలనీలలోనే తాత్కాలిక పూల్స్ ఏర్పాటు చేయడం.

**ట్రాఫిక్ అండ్ పబ్లిక్ ఆర్డర్ :**

ఊరేగింపులకు ప్రత్యేక మార్గాలు నిర్దేశించడం. రహదారులు బ్లాక్ కాకుండా ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయడం. ఇక వైద్య, అగ్నిమాపక వాహనాల కోసం ప్రత్యేక లేన్‌లు ఏర్పాటు.

**పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు :**

నిమజ్జనం అనంతరం చెరువులు, నదులను శుభ్రపరచడానికి ప్రత్యేక బృందాలు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎన్జీవోలు, వాలంటీర్లతో కలిసి అవగాహన కార్యక్రమాలు.

* **పజాల బాధ్యత : భక్తితో పాటు జాగ్రత్తలు అవసరం :**

భక్తుల ఉత్సాహం ఎంతైనా, అది సమాజానికి, పర్యావరణానికి భారంగా మారకూడదు. అందుకే ప్రజలు ఈ విషయాలు గుర్తుంచుకోవాలి.. చిన్న విగ్రహాలే పెద్ద పుణ్యం.. పెద్ద విగ్రహాల కంటే చిన్న మట్టి విగ్రహాలను ప్రతిష్టించడం సులభం, పర్యావరణహితం కూడా. ప్లాస్టిక్, హానికర రంగులు దూరంగా ఉంచండి.. నిమజ్జన సమయంలో చెరువుల్లో ప్లాస్టిక్ వస్తువులు, పూలమాలలు, పూజా సామగ్రి వేయకూడదు. అదేవిధంగా శబ్ద కాలుష్యం పెరిగితే వృద్ధులు, పిల్లలు, రోగులు ఇబ్బందులు పడతారు. కాబట్టి శబ్దం నియంత్రణ తప్పనిసరి. ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోండి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిమజ్జన ట్యాంకులు, పాయింట్లలోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.

అదే విధంగా పోలీసుల సూచనలకు సహకరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఇతర మతాల ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవడం ప్రతి భక్తుని బాధ్యత.

* **భద్రతకు కవచం లాంటిది పోలీసుల పాత్ర :**

గణేశ నిమజ్జనం పోలీసులకో పెద్ద సవాల్. లక్షలాది మంది ప్రజలు ఒకేచోట చేరడం, రాత్రింబవళ్ళు కొనసాగే ఊరేగింపులు, భారీ విగ్రహాల రవాణా.. ఇవన్నీ పోలీసుల పర్యవేక్షణ లేకుండా అసాధ్యం. ఇక ట్రాఫిక్ నియంత్రణ మరో ఎత్తు.. రహదారులపై ప్రత్యేక డైవర్షన్‌లు, వన్‌వేలు అమలు చేసి ట్రాఫిక్‌ను సజావుగా నడిపిస్తారు. భద్రతా బందోబస్తు తప్పనిసరి అవుతుంది.. ప్రధాన చెరువులు, సరస్సుల వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరిస్తారు. టెక్నాలజీ వినియోగిస్తూ.. సీసీ కెమెరాలు, డ్రోన్లు, కంట్రోల్ రూమ్‌ల ద్వారా ప్రతి కదలిక పర్యవేక్షణ చేస్తారు.. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కాపు గాస్తారు.. మహిళల రక్షణకు షీటీమ్స్, యువతలో అల్లర్లు నివారించేందుకు స్ట్రైక్ ఫోర్స్, క్రైమ్ బ్రాంచ్ లు.. సామాజిక బాధ్యత సవాల్ లాంటిది.. రెండు మతాల, వర్గాల మధ్య ఎలాంటి ఉద్రిక్తతలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత క్లిష్టమైన వ్యవహారం..

**పర్యావరణ సంరక్షణ మరింత కఠినం :**

గణేశ నిమజ్జనంలో ప్రధానంగా ఎదురయ్యే సమస్య పర్యావరణ కాలుష్యం. పీ.ఓ.పీ. విగ్రహాలు కరిగేందుకు సంవత్సరాల సమయం పడుతుంది. రసాయన రంగులు నీటిని కలుషితం చేస్తాయి. ఫలితంగా చేపల మరణాలు, తాగునీటి కాలుష్యం, చెరువుల పాడైపోవడం వంటి సమస్యలు వస్తాయి. పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్న దాని ప్రకారం, ఒకే సారి వేల విగ్రహాలు చెరువులో పడితే ఆ నీటి జీవవైవిధ్యం నాశనమవుతుంది. ఈ సమస్యను అధిగమించాలంటే మట్టి విగ్రహాలు, కృత్రిమ ట్యాంకులు తప్పనిసరి.

**సాంస్కృతిక కోణం మరొక విశేషం :**

గణేశ నిమజ్జనం కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదు.. అది సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. కాలనీలు, బస్తీలు కలిసి విగ్రహాలను ప్రతిష్టించడం, పండుగను జరుపుకోవడం, నిమజ్జనం కోసం ఊరేగింపులు చేయడం.. ఇవన్నీ సమాజంలో ఐక్యతను పెంచుతాయి. అయితే అదే సమయంలో బాధ్యతాయుతంగా జరపకపోతే సామాజిక విధ్వంసం చెలరేగుతుంది.. గణేశ నిమజ్జనం పండుగను భవిష్యత్తులో మరింత పర్యావరణహితం, శాంతియుతంగా జరపడానికి కొన్ని సూచనలు చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " :

మట్టి విగ్రహాలనే శాశ్వత ప్రత్యామ్నాయంగా మార్చడం. చెరువుల వద్ద శాశ్వత నిమజ్జన పాయింట్ల ఏర్పాటు. అవగాహన కార్యక్రమాల నిర్వహణ.. పాఠశాలల నుంచి పెద్దల వరకూ పర్యావరణ చైతన్యం కలిగించాలి.. పోలీసులు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా కలిసి ముందస్తు ప్రణాళిక ఏర్పాటుచేసుకోవడం.. నిమజ్జనం అనంతరం చెరువుల శుభ్రతను సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవడం. భక్తి ఉత్సాహం ఎప్పటికీ తగ్గదు. కానీ ఆ భక్తిని సమాజానికి, పర్యావరణానికి మేలు చేసేలా మలచుకోవాలి. ప్రభుత్వం నియమాలు వేస్తుంది, పోలీసులు భద్రత కల్పిస్తారు, ప్రజలు సహకరిస్తే.. గణేశ నిమజ్జనం నిజంగా ఒక ఆదర్శ పండుగగా నిలుస్తుంది. భక్తి, భద్రత, పర్యావరణం మధ్య సమతుల్యత సాధించినప్పుడే గణేశ నిమజ్జనం భవిష్యత్తు తరాలకు పర్యావరణహిత పండుగగా గుర్తింపు పొందుతుంది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.